Tholi Aksharam.com

# తొలి అక్షరం

మా అక్షరమే మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : పి. సైదులు, సంపుటి : 01 సంచిక : 189 గురువారం 30-05-2024 పేజీలు : 5

విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దినపత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాదరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు.

సీనియర్లు కు ప్రాధాన్యం- కొత్తవారికి కూడా అవకాశం.

నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.

# పోలింగ్ పర్సంటేజ్ తగ్గడంపై అభ్యర్థుల కలవరం..!

**హైదరాబాద్:** చెదురు మదురు ఘటనలు మినహా.. తెలంగాణ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. అయితే ఈసారి పట్టభద్రులు ఓటేసేందుకు వెనకడుగు వేశారు. దాంతో ఊహించని విధంగా పోలింగ్ శాతం తగ్గడం అభ్యర్థులను కలవరపెడుతోంది. తగ్గిన పోలింగ్ పర్సంటేజ్ ఎవరికి లాభం? ఎవరికి నష్టం ? విద్యావంతులు ఎవరికి పట్టం కట్టారనే తీవ్ర ఉత్కంఠ నెలకొంది.సాధారణ ఎన్నికలను తలపించేలా తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. చిన్న చిన్న చెదురుముదురు ఘటనలు మినహా వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల శాసనమండలి ఉప ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. అయితే మునుపటి ఎన్నికలతో పోలిస్తే.. ఈసారి ఉప ఎన్నికలో పోలింగ్ పర్సంటేజ్ తగ్గింది. పట్టబద్రులు ఓటరు నమోదు చేసుకోవడంలోను కొంత అలసత్వం వహించారు. ఊహించని విధంగా పోలింగ్ శాతం తగ్గడం ఆందోళన కలిగిస్తోంది. 2021లో పట్టభద్రుల ఎన్నికలు జరగగా 5 లక్షల5 వేల565 ఓటర్లకు గాను 3లక్షల 87 వేల 989 మంది గ్రాడ్యుయేట్స్ వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. అప్పుడు 76.73శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి సాయంత్రం 4 గంటల వరకు 68.65 శాతం పోలింగ్ నమోదైంది. 4 గంటల్లోపు క్యూలైన్లలో నిల్చున్న వారికి ఓటేసేందుకు అధికారులు అవకాశం కల్పించారు. ఈసారి మొత్తంగా పోలింగ్ పర్సంటేజ్ 72.37 నమోదైనట్లు ఎన్నికల సంఘం అధికారులు ప్రకటించారు.గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి 12 వేల 806 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ శాసనసభ స్థానం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందారు. దీంతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది.ఈసారి ఉప ఎన్నికల్లో కొత్తగా మళ్లీ పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకోవాలని సూచించిన నేపథ్యంలో లాస్ట్ టైం కంటే తక్కువ మంది 4 లక్షల 63 వేల 839 మంది పట్టభద్రులు ఓటరు నమోదు చేసుకున్నారు. అటు పోలింగ్ విషయంలో చేతులెత్తేశారు. ఇక పార్లమెంట్ ఎన్నికల బిజీలో పడ్డ కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు కూడా ఓటు హక్కు నమోదు చేయించుకోలేదు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల పరిధిలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 605 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియ కొనసాగింది. ఈ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు ఉన్నారు. గత ఎన్నికలతో పోల్చితే పోలింగ్ పర్సంటేజ్ తగ్గడం కొందరి అభ్యర్థులను కలవర పెడుతుంటే.. మరికొందరిలో కాన్ఫిడెన్స్ పెంచుతుంది. నమోదైన పోలింగ్ పై అభ్యర్థులు ఎవరిపాటికి వారు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పోలింగ్ ముగిసిన క్షణం నుంచి పోలింగ్ పర్సంటేజ్ తగ్గడం ఎవరికి లాభం? ఎవరికి నష్టం? అనే చర్చ తీవ్రంగా జరుగుతోంది. ప్రభుత్వ వ్యతిరేక ఓటర్లే తరలివచ్చి ఓటు హక్కు సద్వినియం చేసుకున్నారని.. ఆ ఓటు కచ్చితంగా తన విజయానికి దోహదపడుతుందని బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రధాని మోదీపై ఉన్న విశ్వాసంతో విద్యావంతులు తనను మొదటి ప్రాధాన్యత ఓటుతోనే శాసన మండలికి పంపుతారని సంపూర్ణ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.అటు బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి కూడా గెలుపు విశ్వాసంతో ఉన్నారు. తనలాంటి విద్యావంతుని ప్రశ్నించే గొంతుకను శాసనమండలికి పంపడం కోసం విద్యావంతులంతా కంకణం కట్టుకున్నారని.. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లే తనకు పట్టం కడతాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే ప్రభుత్వ అనుకూల ఓట్లే దాదాపుగా నమోదయాయని అవి తన విజయానికి దోహదపడతాయని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్న ధీమాతో ఉన్నారు. ఓటర్లు తనకు మద్దతుగా నిలిచారని కాన్ఫడెన్స్ వ్యక్తం చేశారు.ఓవైపు లాస్ట్టైం కంటే పోలింగ్ పర్సెంటేజ్ తగ్గడంతో.. పట్టభద్రులు ఈసారి పట్టం కడతారోనన్న ఉత్కంఠ నెలకొంది. ఈ ఎమ్మెల్సీ ఉపఎన్నిక ఓట్ల లెక్కింపును జూన్ 5న చేపట్టి, ఫలితాలు



వెల్లడించనున్నారు .ఓటు ప్రజాస్వామ్యానికి వెన్నెముక అని, ఓటు వేయడం పౌరుల బాధ్యత ఎన్నికల సంఘం, ప్రజా సంఘాలు నెత్తినోరు.. బాదుకున్న... ఓటర్లు మాత్రం అనాసక్తతను వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే సంపన్నులు ఓటుకు దూరంగా ఉండే సంస్కృతి..ఇప్పుడు ఈ జాడ్యం విద్యావంతులకు పట్టుకుంది.ఓటు ప్రజాస్వామ్యానికి వెన్నెముక అని, ఓటు వేయడం పౌరుల బాధ్యత ఎన్నికల సంఘం, ప్రజా సంఘాలు నెత్తినోరు.. బాదుకున్న%ా% ఓటర్లు మాత్రం అనాసక్తతను వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉండే సంపన్నులు ఓటుకు దూరంగా ఉండే సంస్కృతి..ఇప్పుడు ఈ జాడ్యం విద్యావంతులకు పట్టుకుంది. తాజాగా జరిగిన వరంగల్ ఖమ్మం నల్గొండ ఉప ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు విద్యావంతులుగా చెప్పుకునే పట్టభద్రులు బద్ధకస్తులుగా మారి ఓటింగ్ కు దూరంగా ఉన్నారు.రాష్ట్రంలో ఎప్పుడు ఏ ఎన్నికలు జరిగినా 70 నుంచి 75 శాతం మధ్య పోలింగ్ నమోదవుతుంది. అంటే పాతిక నుంచి ముప్ఫై శాతం మంది ఓట్లు వేయడమే మానేశారు. చైతన్యానికి మారుపేరుగా ఉండాల్సిన పట్టభద్రులు కూడా పోలింగ్ లో పాల్గొనడం లేదు. వరంగల్- ఖమ్మం- నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో పోలింగ్‌లో 1.27 లక్షల మంది పట్టభద్రులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో విద్యావంతులు మాత్రమే ఓటర్లుగా ఉంటారు.. ఈ ఓటర్ లందరికీ రాజకీయ అవగాహన, చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రజాస్వామ్యానికి పునాదిగా భావించే ఓటు హక్కును వినియోగించుకునే విషయంలో విద్యావంతులు అనాసక్తిని ప్రదర్శిస్తున్నారు.వరంగల్ ఖమ్మం నల్లగొండ పట్టబద్దుల ఎమ్మెల్సీ స్థానానికి 2021 మార్చిలో జరిగిన ఎన్నికల్లో మొత్తం 5.05 లక్షల ఓట్లకు గానూ 3.85 లక్షల మంది ఓటర్లు ఓటేయగా..1.19 లక్షల మంది ఓటర్లు పోలింగ్‌కు దూరంగా ఉన్నారు. ప్రస్తుతం సోమవారం జరిగిన ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో4.63 లక్షల ఓట్లకు గానూ 3.36 లక్షల ఓట్లు పోలయ్యాయి. గతంతో పోలిస్తే ఓటేయని వారి సంఖ్య ఇప్పుడు 8 వేలకు పైగా పెరిగినప్పటికీ. ఇంకా 25 శాతానికి పైగా విద్యావంతులు తమ ఓటు హక్కు వినియోగించుకునేందుకు ముందుకు రాలేదు. కేవలం పట్టణ ప్రాంతాలకు పరిమితమైందనుకున్న ఓటుకు దూరంగా ఉండే సంస్కృతి.. ఇపుడు పల్లెల్లోని విద్యావంతులకు కూడా పట్టుకుంది. నియోజకవర్గ వ్యాప్తంగా 72.44 శాతం ఓటింగ్ నమోదు కాగా..నల్గొండ జిల్లాలో 73.29, సూర్యాపేటలో 73.15, యాదాద్రి భువనగిరిలో 78.59 శాతం మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించు కున్నారు. మూడు జిల్లాల్లోనూ సగటున మూడు శాతం పోలింగ్ ఈ సారి తక్కువ నమోదయింది.%విద్యావంతులు పాల్గొనే పట్టభద్రుల పోలింగ్ రోజున ప్రభుత్వం సెలవు కూడా ప్రకటించింది. నియోజక వర్గ వ్యాప్తంగా ఎన్నిక రోజును ప్రభుత్వం పెయిడ్ హాలిడేగా ప్రకటిస్తోంది. ఈ హాలిడే కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే మాత్రమే కాకుండా ప్రైవేటు సంస్థలు కూడా దీన్ని అమలు చేస్తున్నాయి. అయినా ఓటు వేయడానికి విద్యావంతులుగా చెప్పుకునే పట్టభద్రులు బద్ధకిస్తున్నారు. హాలీడే వచ్చిందని పట్టభద్రుల్లోని ఉద్యోగులు సొంత పనులు చక్కబెట్టుకుంటున్నారు. సెలవు ఇచ్చి మరీ ఓటు వేయమంటే.. విద్యావంతులుగా కొందరు ఉద్యోగులు, పట్టభద్రులు ఓటింగ్ పై పాల్గొనక పోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దేశంలో ప్రజాస్వామిక ఫలాలు అధికంగా అనుభవిస్తున్న విద్యావంతులు, ఉద్యోగులు ఓటింగ్ పట్ల అనాసక్తి ప్రదర్శిస్తున్నారు.ఓటు నమోదు నుండి పోలింగ్ వరకు ఓటు హక్కు వినియోగంపై ఎన్నికల సంఘం పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టిన విద్యావంతులకు మాత్రం పట్టడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓటు చైతన్య కార్యక్రమాలతో పాటూ ఎలా ఓటేయాలో జిల్లా అధికార యంత్రాంగం పోలింగ్ కేంద్రాల వద్ద ఫ్లెక్సీలు, పోస్టర్లతో తెలియజేసినా చాలా మంది పట్టభద్రులు ఓటింగ్‌కు నిరాసక్తత చూపించారు.

# రాష్ట్ర చిహ్నం తుది రూపుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష

- జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి
- సమీక్షలో పాల్గొన్న కళాకారుడు రుద్ర రాజేశం, మంత్రి జూపల్లి, కోదండరాం
- ప్రజల పోరాటం, త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం



**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర చిహ్నం తుది రూపుపై జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చిహ్నం తుదిరూపుపై కళాకారుడు రుద్ర రాజేశంతో చర్చించారు. ప్రజల పోరాటం, త్యాగాలు ప్రతిబింబించేలా రాష్ట్ర చిహ్నం రూపుదిద్దుకోనున్నట్లు తెలుస్తోంది. జూన్ 2వ తేదీన అధికారిక చిహ్నంను రేవంత్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఈ సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, జేఏసీ నేత రఘు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో పాటు పలువురు ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో అమాంతం పెరిగిన కూరగాయల ధరలు.. చికెన్‌తో పోటీ

- కిలో టమాటా ధర రూ. 60కు పెరుగుదల
- రూ. 200 దాటేసిన బీన్స్.. కొత్తిమీర కట్ట రూ. 10
- హెూల్‌సేల్ మార్కెట్లకు తగ్గిన కూరగాయల రాక
- వర్షాకాలం వరకు ఇంతేనంటున్న వ్యాపారులు



హైదరాబాద్‌లో కూరగాయల ధరలు చికెన్ ధరలతో పోటీపడుతున్నాయి. నిన్నటి వరకు కారు చవకగా లభించిన టమాటా ధరలు కూడా మళ్లీ ఆకాశం వైపు చూస్తున్నాయి. రైతు బజారులోనే కిలో రూ. 30 దాటేసింది. బహిరంగ మార్కెట్లలో అయితే, రూ.50 నుంచి రూ.60 వరకు పలుకుతోంది. బీన్స్ అయితే రూ. 200 దాటేసింది. బీరకాయ, సొరకాయ ధరలు కూడా సామాన్యుడికి అందకుండా పోయా యి. రైతు బజార్లలో గుండుబీన్స్ కిలో ధర రూ. 155, గింజ చిక్కుడు రూ. 85, పచ్చకాకర రూ. 55, బెండకాయ రూ. 45, పచ్చిమిర్చి రూ. 50 పలుకుతోంది. బహిరంగ మార్కెట్‌లో కొత్తిమీర చిన్నకట్ట పది రూపాయలకు విక్రయిస్తున్నారు. సాధారణంగా హైదరాబాద్‌లోని హెూల్‌సేల్ మార్కెట్లకు రోజుకు 5 వేల క్వింటాళ్ల కూరగాయలు వస్తేనే ధర అదుపులో ఉంటుంది. కానీ ప్రస్తుతం రూ. 2800 టన్నులకు అటూఇటుగా వస్తున్నాయి. మామూలుగా అయితే నగరానికి రోజుకు 3300 టన్నుల కూరగాయలు అవసరం. ఇప్పుడు అనుకున్నంత మేర మార్కెట్లకు రాకపోవడంతో ధరలు పెరుగుతున్నాయి. వర్షాలు కురిసి కూరగాయల సాగు పెరిగితే కానీ ధరలు తగ్గే అవకాశం లేదని వ్యాపారులు చెబుతున్నారు.

# రెమాల్ తుపాన్ విధ్వంసం ఈశాన్య రాష్ట్రాల్లో ఆగం

## - 38 మంది మృతి



**బెంగాల్:** బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో సంభవించిన రెమాల్ తుపాను ఈశాన్య రాష్ట్రాల్లోనూ విధ్వంసం సృష్టించింది. తుపాన్ ధాటికి 38మంది మరణించగా, వందలాది మంది గాయపడ్డారు.. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.. కాగా, ఐజ్వాల్ జిల్లాలో 27 మంది మరణించారని మిజోరాం ప్రభుత్వం తెలిపింది. ఈ రాష్ట్రంలోని ఐజ్వాల్ జిల్లాలో గ్రానైట్ క్వారీ కూలి 17 మంది చనిపోయారు. మరికొందరు గల్లంతయ్యారు. అలాగే రాష్ట్రంలో వేర్వేరు చోట్ల కొండచరియలు ఇళ్లపై కూలి 10 మంది మృతి చెందగా పలువురు గల్లంతయ్యారు. గ్రానైట్ క్వారీ నుంచి 17 మృతదేహాలను వెలికితీసినట్లు మిజోరం డీజీపీ అనిల్ శుక్లా తెలిపారు. మరో 6, 7 మంది అందులో చిక్కుకున్నట్లు భావిస్తున్నామన్నారు.

**సహాయక చర్యలకు ఆటంకం..**

భారీ వర్షాలతో సహాయక చర్యలకు అంతరాయం కలుగుతోందని, రాష్ట్రంలో పలుచోట్ల కొండచరియలు విరిగిపడ్డాయని, పలువురు గల్లంతయ్యారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై స్పందించిన మిజోరాం సీఎం సంతాపం వ్యక్తం చేస్తూ పరిహారం ప్రకటించారు. రాష్ట్ర విపత్తు సహాయ నిధికి ముఖ్యమంత్రి రూ.15 కోట్లు విడుదల చేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.4 లక్షల పరిహారం అందిస్తుందని సమాచార పౌరసంబంధాల శాఖ తెలిపింది.

**మేఘాలయలోనూ ఇద్దరు మృతి**

మేఘాలయలో భారీ వర్షం కారణంగా ఇద్దరు మృతి చెందగా, 500 మందికి పైగా గాయపడ్డారు. తూర్పు జైంతియా హిల్స్‌లో కారు ప్రమాదంలో ఒకరు, తూర్పు ఖాసీ హిల్స్ జిల్లాలో మరొకరు మరణించారని అధికారులు తెలిపారు. గత 24 గంటల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దాదాపు 17 గ్రామాలకు నష్టం వాటిల్లిందని, చాలా ఇళ్లు దెబ్బతిన్నాయని స్టేట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ నివేదిక పేర్కొంది.

**అసోంలో ఇద్దరు**

అసోంలో భారీ వర్షం కారణంగా ముగ్గురు మృతి చెందగా, 17 మంది గాయపడ్డారు. రెమాల్ తుపాను ప్రభావంతో బలమైన గాలులు, భారీ వర్షాల కారణంగా మంగళవారం అసోంలో భారీ నష్టం జరిగింది.

**కేరళలో భారీ వర్షాలు.. ఆరుగురు మృతి**

కేరళ రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తాయి. దక్షిణ తమిళనాడులో ఏర్పడిన తుపాన్ కారణంగా రెండు రోజుల పాటు కేరళలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిశాయి. దీంతో వేర్వేరు ఘటనల్లో ఆరుగురు మృతి చెందారు. తిరువనంతపురం ముతలాపోజి హార్బర్ ప్రాంతంలో ఒక పడవ బోల్తా పడటంతో అంచుతెంగుకు చెందిన మత్స్యకారుడు అబ్రహం (60) మరణించాడు. ఇడుక్కిలోని మరయూర్ సమీపంలో పాంబర్‌కు చెందిన 57 ఏళ్ల రాజన్ చేపలు పట్టుకుంటున్న సమయంలో నదిలో పడి మరణించాడు. తిరువనంతపురంలోని అరువిక్కరకు చెందిన 56 ఏళ్ల అశోక్, కన్హంగాడ్‌కు చెందిన 14 ఏళ్ల సినాన్,

మిగతా 2లో

# మద్యం కేసులో కవిత పాత్రపై ఈడీ ఛార్జిషీట్... పరిగణనలోకి తీసుకున్న కోర్టు

- జూన్ 3న విచారణకు హాజరు కావాలని కవిత, మరో నలుగురికి సమన్లు
- గోవా ఎన్నికల సమయంలో ఏఏపీ తరఫున ప్రచారం చేసిన నలుగురి పేర్ల ప్రస్తావన
- మద్యం పాలసీ కేసులో గోవాకు డబ్బు ఎలా చేరిందో ఛార్జిషీట్‌లో పేర్కొన్న ఈడీ

2లో





# సుప్రీంకోర్టులో అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురు

2

- తన బెయిల్ మరో వారం రోజులు పొడిగించాలని కేజ్రీవాల్ పిటిషన్
- రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు అవకాశముందన్న సుప్రీం రిజిస్ట్రీ

# రెమాల్ తుపాన్ విధ్వంసం ఈశాన్య రాష్ట్రాల్లో ఆగం

పెరుంబవూరులో 10వ తరగతి విద్యార్థి ఎల్డోన్ నదిలోని మునిగి చనిపోయారు. మావేలికరకు చెందిన 31 ఏళ్ల అరవింద్ కొబ్బరి చెట్టు మీద పడి మరణించాడు. భారీ వర్షాల కారణంగా కొచ్చిలో అనేక లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురయ్యాయి. భరణంగానం వద్ద కొండచరియలు విరిగిపడి ఏడు ఇళ్లు ధ్వంసమయ్యాయి. అనేక పర్యాటక ప్రాంతాలను అధికారులు మూసివేశారు.రెమాల్ తుఫాను కారణంగా ఐజ్వాల్ జిల్లాలో 27 మంది మరణించారని మిజోరాం సమాచార, పౌరసంబంధాల శాఖ సమాచారం ఇచ్చింది.

వర్షాల తర్వాత కొండచరియలు విరిగిపడటంతో వీరంతా చనిపోయారు.%మేఘాలయలో, తుఫాను ప్రభావంతో ఇద్దరు వ్యక్తులు, అస్సాంలో, రెమల్ తుఫాను కారణంగా వర్షాల కారణంగా ముగ్గురు, నాగాలాండ్‌లో ఇలాంటి సంఘటనలలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. కాగా, రాష్ట్ర విపత్తు సహాయ నిధికి మిజోరం ముఖ్యమంత్రి లాల్దుహోమా రూ.15 కోట్లు ప్రకటించారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ.4 లక్షల పరిహారం ప్రకటించిందని సమాచార పౌరసంబంధాల శాఖ తెలిపింది.

# మద్యం కేసులో కవిత పాత్రపై ఈడీ ఛార్జిషీట్... పరిగణనలోకి తీసుకున్న కోర్టు

ఢిల్లీ: ఢిల్లీ మద్యం కేసులో కవితతో పాటు మరో నలుగురిపై ఈడీ మే 10న దాఖలు చేసిన అనుబంధ చార్జిషీట్‌ను రౌస్ అవెన్యూ సీబీఐ ప్రత్యేక కోర్టు పరిగణనలోకి తీసుకుంది. మద్యం కేసులో కవితతో పాటు నలుగురి పాత్రపై ఈ ఛార్జిషీట్‌లో పేర్కొన్నారు. జూన్ 3న ఈ ఛార్జిషీట్‌పై కోర్టు విచారణ జరపనుంది. ఆ రోజున ఈ ఛార్జిషీట్ నిందితులు అందరూ కోర్టుకు హాజరు కావాలని సమన్లు జారీ చేసింది. దీంతో కవితను జూన్ 3న ఈడీ అధికారులు కోర్టు ఎదుట హాజరుపరచనున్నారు.గోవా ఎన్నికల సమయంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున ప్రచారం చేసిన దామోదర శర్మ, ప్రిన్స్ కుమార్, చన్ ప్రీత్ సింగ్, అరవింద్ సింగ్‌లను చార్జిషీట్‌లో ప్రస్తావించారు. ఈ అనుబంధ ఛార్జిషీట్‌లో అన్ని వివరాలు వెల్లడించారు.

## సుప్రీంకోర్టులో అరవింద్ కేజ్రీవాల్‌కు చుక్కెదురు

ఢిల్లీ: మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. తన మధ్యంతర బెయిల్‌ను మరో వారం రోజులు పొడిగించాలని కోరుతూ కేజ్రీవాల్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను కోర్టు విచారించే అవకాశం లేదు. ఎందుకంటే ఆయన దాఖలు చేసిన పిటిషన్ లిస్టింగ్‌కు సుప్రీం రిజిస్ట్రీ నిరాకరించింది. రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టుకు వెళ్లేందుకు ఆయనకు స్వేచ్ఛ ఉందని తెలిపింది. అందుకే ఈ పిటిషన్ విచారణార్హమైనది కాదని పేర్కొంది.అనారోగ్య, వైద్య కారణాలతో మధ్యంతర బెయిల్ పొందిన కేజ్రీవాల్ జూన్ 2న కోర్టు ఎదుట లొంగిపోవాల్సి ఉంది. అయితే తనకు మరో వారం రోజులు గడువు పొడిగించాలని ఆయన సుప్రీంకోర్టును కోరారు. బరువు తగ్గడం, కిడ్నీ సమస్యలకు సంబంధించిన వైద్య పరీక్షలు చేయించుకోవడానికి మధ్యంత బెయిల్‌ను పొడిగించాలని కోరారు. తాను జూన్ 9న లొంగిపోతానని పేర్కొన్నారు.

## దేశ రాజధానిపై పగబట్టిన భానుడు.. ఢిల్లీలో 52.3 డిగ్రీల రికార్డు స్థాయి ఉష్ణోగ్రత..

ఢిల్లీ: న్యూఢిల్లీలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఉత్తర భారతంలో భానుడి భగభగలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ చరిత్రలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఒకవైపు దక్షిణ భారతదేశంలో అక్కడక్కడా తొలకరి జల్లులు పలకరిస్తుంటే.. ఉత్తర భారత దేశంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది.న్యూఢిల్లీలో ఎన్నడూ లేని విధంగా అత్యధికంగా 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఉత్తర భారతంలో భానుడి భగభగలకు ప్రజలు అల్లాడిపోతున్నారు. దేశ రాజధాని ఢిల్లీ చరిత్రలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఢిల్లీలోని ముంగేష్‌పూర్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ స్థాయిలో 52.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదయ్యింది. ఒకవైపు దక్షిణ భారతదేశంలో అక్కడక్కడా తొలకరి జల్లులు పలకరిస్తుంటే.. ఉత్తర భారత దేశంలో ఎండల తీవ్రత విపరీతంగా పెరిగిపోయింది. ఊహించని స్థాయిలో, అంచనాలకు మించి పెద్ద ఎత్తున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. భానుడు ముఖ్యంగా ఢిల్లీ నగరంపై పగపడుతున్నాడు. ఎండల తీవ్రత కారణంగా ఢిల్లీతో పాటు ఉత్తరాది రాష్ట్రాల ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మరోవైపు ఢిల్లీలో నీటిని వృథా చేసిన వాళ్లకు వేల రూపాయల్లో జరిమానా విధిస్తున్నారు.

ఎండల తీవ్రత పెరగడంతో ఢిల్లీలో విద్యుత్ డిమాండ్ పెరిగింది.



8,302 మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగిందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. చాలా ప్రాంతాల్లో నీటి ఎద్దడి కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పుల కారణంగా అనేక నగరాల్లో పాఠశాలలను మూసివేయడానికి, వేసవి సెలవులు మరిన్ని రోజులు పొడగించాలని డిమాండ్ వినిపిస్తోంది. ఆరుబయట పనిచేసే వ్యక్తులు సన్ స్ట్రోక్ కు గురవుతున్నారు. ఉత్తర భారతదేశం రాజస్థాన్‌లోని ఫలోడి పట్టణంలో 2016లో నమోదైన ఆల్-టైమ్ రికార్డ్ వేడి తీవ్రత కంటే కూడా ఈరోజు నమోదైన ఎండ తీవ్రత పెరిగింది. గతంలో 51 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు అయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. వేడిమి కారణంగా మూగ జీవాలు తలదాల్చుకునేందుకు చోటు లేక తల్లడిల్లుతున్నాయి. దాహం, తాపం తీర్చుకునేందుకు అవకాశం లేక అనేక ఇబ్బందులు పడుతున్నాయి.

# ఎన్నికల ప్రచారం తర్వాత ప్రధాని మోదీ ధ్యానం చేసేది అక్కడే.. ప్రత్యేకత ఎంటో తెలుసా..?

లోక్‌సభ ఎన్నికలు-2024 చివరి దశకు చేరుకున్నాయి. ఏడో, చివరి దశ పోలింగ్ జూన్ 1న జరగనుంది. ప్రతిసారీ మాదిరిగానే ఈ ఎన్నికల్లోనూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారీ ర్యాలీలు నిర్వహించారు. రోజులో నాలుగైదు ఎన్నికల బహిరంగ సభల్లో ఆయన ప్రసంగించారు. ఈ ఎన్నికల కోసం ప్రధాని మోదీ చివరి ర్యాలీ మే 30న జరగనుంది. దీంతో చివరి దశ ప్రచారానికి తెరపడనుంది. ర్యాలీ అనంతరం ప్రధాని మోదీ తమిళనాడుకు చేరుకుంటారని సమాచారం. 30వ తేదీ రాత్రి విశ్రాంతి తీసుకుంటారు. ఆ తర్వాత, ప్రధాని మోదీ కన్యాకుమారి వెళతారు. అక్కడ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం చేస్తారని తెలుస్తోంది.మే 30వ తేదీ ఉదయం 11 గంటలకు పంజాబ్‌లోని హోషియార్‌పూర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తారు. ఆ తర్వాత తమిళనాడు వెళ్లి అక్కడ రాత్రికి విశ్రాంతి తీసుకోనున్నారు. మే 31 నుంచి జూన్ 1వ తేదీ వరకు సంబంధించిన ప్రధానమంత్రి అధికారిక కార్యక్రమం ఇంకా విడుదల కాలేదు. అయితే 2019 ఎన్నికలలో చివరి దశ ఓటింగ్ సమయంలో ప్రధాని మోదీ కేదార్‌నాథ్‌కు వెళ్లి అక్కడ రుద్ర గుహలో ధ్యానం చేశారు. ఈసారి మాత్రం తమిళనాడులోని కన్యాకుమారికి వెళ్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.స్వామి వివేకానంద 1893లో ప్రపంచ మతాల మండలిలో పాల్గొనేందుకు అమెరికాలోని చికాగో వెళ్లారు. ఇక్కడ ఆయన ప్రసంగం ప్రతిధ్వని ప్రపంచమంతా వినిపించింది. ఇప్పటి కూడా ఆయన ప్రసంగం మహా గొప్పగా కొనయాడుతారు. ఆ పర్యటనకు ముందు ఆయన 1892 డిసెంబర్ 24న కన్యాకుమారిని సందర్శించారని చెబుతారు. ఇక్కడ సముద్ర తీరానికి దాదాపు 500 మీటర్ల దూరంలో నీటి మధ్య భారీ బండ కనిపించింది. ఈదుకుంటూ అక్కడికి చేరుకుని ధ్యానంలో మునిగిపోయారు. చివరికి అతను



తన జీవిత లక్ష్యాన్ని నెరవేర్చడానికి అవసరమైన జ్ఞానాన్ని సాధించారు. అందుకే విశ్వఖ్యాతి సంపాదించి నరేంద్రుడు వివేకానందుడు అయ్యాడు. 1970లో స్వామి వివేకానందకు అంకితం చేసిన గొప్ప స్మారక భవనాన్ని ఈ శిల సమీపంలో నిర్మించారు. ఇందులో నాలుగు మంటపాలు ఉన్నాయి. ఈ ఆలయ నిర్మాణ వివరాలు పురాతన శైలిలో ఉంటాయి. దీని 70 అడుగుల ఎత్తైన గోపురం ఎరుపు, నీలం గ్రానైట్‌తో నిర్మించారు. ఈ స్థలం 6 ఎకరాల్లో విస్తరించి ఉంది.

ఇక్కడ 4 అడుగుల ఎత్తైన వేదికపై స్వామి వివేకానంద పెద్ద విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారు. కంచుతో చేసిన ఈ విగ్రహం ఎత్తు దాదాపు ఎనిమిదిన్నర అడుగులు. ఈ రాయికి సంబంధించి మరో కథ కూడా ఉంది. సముద్రపు నీటిలో ఉన్న ఈ రాతిపై కన్యాకుమారి దేవి శివుడిని పూజిస్తూ తపస్సు చేసిందని ప్రతీతి. అతని పాదముద్రలు కూడా ఇక్కడ దొరికాయి. అందుకే ఈ ప్రదేశం మతపరమైన ప్రాముఖ్యతను కూడా సంతరించుకుంది. స్మారక చిహ్నంలో నమస్తుభ్యం జగదాంబ అనే అసెంబ్లీ హాలు, సభా మండపం కూడా ఉన్నాయి.


ఈ స్మారక చిహ్నం ఐక్యతకు చిహ్నం, ఎందుకంటే దేశం మొత్తం దాని కోసం పని చేసింది. దీని ప్రారంభోత్సవంలో అన్ని రాష్ట్రాల ప్రజలు పాల్గొన్నారు. ఈ స్మారక చిహ్నాన్ని కచ్చి కామకోటి పీఠం పరమాచార్య రూపొందించారు. మొదటి విరాళాన్ని చిన్మయ మిషన్‌కు చెందిన స్వామి చిన్మయానంద అందించారు. ఇందుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు సహకరించాయి.

# ఫోన్ ట్యాపింగ్ కోసం 17 కంప్యూటర్లు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అన్నీ ధ్వంసం చేశాం: ప్రణీత్ రావు

**ధ్వంసం చేసిన ఆధారాలను నాగోల్, మూసారాంబాగ్ మూసీలో పడేసినట్లు వెల్లడి**

**సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తాన్ని కాల్చేశామన్న ప్రణీత్ రావు**

**ప్రభాకర్ రావు రాజీనామా చేసే ముందు రికార్డులను ధ్వంసం చేయాలని ఆదేశించారని వెల్లడి**



హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఎప్పటికప్పుడు కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నిందితులు తమ వాంగ్మూలంలో సంచలన విషయాలు వెల్లడిస్తున్నారు. ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు కూడా ఈ కేసులో ఎన్నో అంశాలను తన వాంగ్మూలంలో వెల్లడించారు.ఫోన్ ట్యాపింగ్ పర్యవేక్షణ కోసం 17 కంప్యూటర్లను వినియోగించామని... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రికార్డులను అన్నింటినీ ధ్వంసం చేశామని తెలిపారు. రికార్డులు ధ్వంసం చేసి వాటి స్థానంలో కొత్త వాటిని అమర్చినట్లు చెప్పారు. ధ్వంసం చేసిన ఆధారాలను నాగోల్, మూసరాంబాగ్ వద్ద మూసీలో పడేశామన్నారు. సీడీఆర్, ఐడీపీఆర్ డేటా మొత్తాన్ని కాల్చేసినట్లు చెప్పారు. ఫార్మాట్ చేసిన ఫోన్లు, పెన్ డ్రైవ్‌లను బేగంపేట నాలాలో పడేశామన్నారు.ఫోన్ ట్యాపింగ్ కోసం కన్వర్జెన్స్ ఇన్నోవేషన్ ల్యాబ్ సాఫ్టువేర్‌ను వినియోగించినట్లు చెప్పారు. 56 మంది ఎస్ఓటీ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ప్రభాకర్ రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ చేశామని... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ట్యాపింగ్ ఆపేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. ఆయన రాజీనామా చేసే ముందు రికార్డులన్నింటినీ ధ్వంసం చేయాలని కూడా ఆదేశించినట్లు చెప్పారు.దాదాపు 1200 మంది ఫోన్లను ట్యాప్ చేసినట్లు ప్రణీత్ రావు వెల్లడించారు. ప్రధాన ప్రతిపక్ష నేతలపై నిఘా పెట్టామని, వారికి వెళ్లే డబ్బును అడ్డగించి పట్టుకునే వారమన్నారు. నేతలు, జడ్జిలు, రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అంగీకరించారు. పదిహేడు హార్డ్ డిస్కులలో అత్యంత కీలక సమాచారం ఉందన్నారు.

## అమెరికాలోనూ 'చెత్త' నగరాలు.. సర్వేలో వెల్లడి!

**అత్యంత చెత్త నగరంగా హ్యూస్టన్ కు అపఖ్యాతి**

**ఆ తర్వాతి స్థానాల్లో శాన్ ఆంటోనియో, టాంపా నగరాలు**

**ఈ నగరాలను బొద్దింకల రాజధానులుగా అభివర్ణించిన లాన్ స్టార్టర్ సర్వే సంస్థ**

**ఎలుకల దండయాత్రలకు కేరాఫ్ గా బోస్టన్, ఫిలడెల్ఫియా, బాల్టిమోర్**

**గాలి నాణ్యతలో 12వ స్థానంలో నిలిచిన న్యూయార్క్, లాస్ వేగాస్ కు 19వ ర్యాంకు**



**అమెరికా:** అందరూ ఊహించుకుంటున్నట్లుగా అమెరికా అంటే ఆకాశహర్మ్యాలు, పరిశుభ్రమైన రోడ్లు, సుందరమైన బీచ్ లే కాదండోయ్.. అగ్రరాజ్యం అంటే చెత్తా చెదారం, కాలుష్యం, బొద్దింకలు, ఎలుకలు కూడానట! తాజా అధ్యయనం ఇదే విషయాన్ని వెల్లడించింది. లాన్ స్టార్టర్ అనే సంస్థ చేపట్టిన సర్వే ప్రకారం టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్ నగరం అమెరికాలోకెల్లా అత్యంత చెత్తనగరంగా నిలిచింది! ఈ నగరంలో గాలి నాణ్యత దారుణంగా ఉందని సంస్థ పేర్కొంది. ఎప్పుడు కూలుతాయో అన్నట్లుగా కనిపించే భవనాలు, ఎటుచూసినా బొద్దింకలు నగరమంతా కనిపిస్తుంటాయని వివరించింది. అలాగే శాన్ ఆంటోనియో, టాంపా నగరాల్లోనూ బొద్దింకల సమస్య తీవ్రంగా ఉందని నివేదిక తెలిపింది. ఈ మూడు నగరాలను బొద్దింకల రాజధానులుగా చెప్పొచ్చని సర్వే ఎద్దేవా చేసింది.ఇక బోస్టన్, ఫిలడెల్ఫియా, బాల్టిమోర్ నగరాల్లో ఎలుకలు దండయాత్ర చేస్తుంటాయట. ఎలుకలు అంటే భయపడే వారు ఈ నగరాలకు వెళ్లకపోవడమే మంచిదని అధ్యయనం సూచించింది.

అలాగే అందరూ ఊహించినట్లుగా న్యూయార్క్ నగరం కూడా అంత అందమైన నగరం ఏమీ కాదట. పరిశుభ్రత విషయంలో ఈ నగరం 12వ స్థానానికే పరిమితమని సర్వే సంస్థ పేర్కొంది. ఈ రాష్ట్రంలోని శాన్ బెర్నార్డినో నగరాన్ని నాలుగో చెత్త నగరంగా ఎంపిక చేసింది. దీన్ని క్యాలిఫోర్నియా రాష్ట్ర 'చంక'గా అభివర్ణించింది. ఆ నగరంలో గాలి నాణ్యత దారుణంగా ఉంటుందని లాన్ స్టార్టర్ తెలిపింది. అలాగే రివర్ సైడ్, ఒంటారియో నగరాల్లో భరించలేని దుర్గంధం వ్యాపిస్తుంటుందని వివరించింది.

ఇక స్వచ్ఛమైన మంచినీరు లభించే నగరాలను వేళ్లపై లెక్కపెట్టొచ్చని సర్వే సంస్థ తెలిపింది. చెత్త నగరాల జాబితాలో మొత్తంగా 19వ స్థానంలో నిలిచిన లాస్ వేగాస్ లో రక్షిత తాగునీరు ఎండమావేనట. ఇక్కడి నీరు తాగేందుకు సురక్షితం కాదని సర్వే పేర్కొంది.

మరోవైపు ఒహాయో రాష్ట్రంలోని ఐదు నగరాల్లో సిగరెట్ ప్రియులు ఎక్కువట. అందుకే అక్కడ రోడ్లన్నీ సిగరెట్ పీకలతో నిండిపోతుంటాయట. ఫ్రీమాంట్, క్యాలిఫోర్నియా, విన్ స్టన్%-%సేలం, నార్త్ కరోలినాలోనూ పరిశుభ్రత గాల్లో దీపం చందమేనని లాన్ స్టార్టర్ తెలిపింది.

గాలి నాణ్యత, మౌలికవసతులు, చెద సమస్యలు, స్థానికుల సంతృప్తి తదితర అంశాల ఆధారంగా లాన్ స్టార్టర్ సంస్థ అమెరికాలోని నగరాలకు ర్యాంకులు కేటాయించింది. స్వచ్ఛత విషయంలో వర్జీనియా బీచ్ తొలి స్థానంలో నిలిచింది.

## భారత్‌లో తొలి సముద్ర సొరంగ మార్గంలో నీరు లీక్!

**ముంబైలోని కోస్టల్ రోడ్ టన్నల్ గోడల నుంచి కారుతున్న నీరు**

**టన్నెల్ ప్రారంభమైన మూడో నెలలోనే సమస్యలు**

**ప్రత్యేక సాంకేతికతతో గోడల్లోని పగుళ్లను నింపుతామన్న మహారాష్ట్ర సీఎం**

**ఇది శాశ్వత పరిస్కారమని వెల్లడి**

సొరంగమార్గం కోస్టల్ రోడ్ టన్నల్ లో నీరు లీకవడం సంచలనంగా మారింది. మూడు నెలల క్రితమే దీన్ని ప్రారంభించారు. ఇంతలోనే గోడల నుంచి నీళ్లు లీక్ కావడం చర్చనీయాంశమైంది. ఇందుకు సంబంధించిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. లీక్‌కు కారణమేంటో తెలియరాలేదు. అధికారులు ప్రస్తుతం దీని వెనకున్న కారణాలు తేల్చేందుకు దర్యాప్తు ప్రారంభించారు.

నీరు లీకవుతున్న ప్రాంతాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే సందర్శించారు. "నేను వెంటనే కమిషనర్ కు ఫోన్ చేశాను. రెండు మూడు చోట్ల నీరు లీకవుతోంది. ఈ విషయమై అధికారులు నిపుణులతో మాట్లాడారు. సొరంగాలకు వచ్చిన ముప్పేమీ లేదని వారు భరోసా ఇచ్చారు" అని సీఎం పేర్కొన్నారు. ప్రత్యేక సాంకేతికత ద్వారా సొరంగం గోడల్లోని ఖాళీలను నింపేస్తామని సీఎం చెప్పారు. వానాకాలంలో కూడా నీరు లీకయ్యే ప్రమాదం ఉందన్నారు. ఇది సమస్యకు శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారు. 1967 నాటి నగర మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఈ సముద్ర సొరంగాన్ని ప్లాన్ చేశారు. ఇటీవలే సొరంగం మార్గం మొదటి దశను సీఎం ఏక్ నాథ్ శిండే, డిప్యూటీ సీఎంలు దేవేంద్ర ఫడ్నవీస్, అజిత్ పవార్ ప్రారంభించారు. రెండో దశ జూన్ 10న ప్రారంభించనున్నారు. 2.07 కిలోమీటర్ల పొడవున్న ఈ సొరంగం గిర్‌గావ్ నుంచి బ్రీచ్ కాండీ బీచ్ వరకూ సముద్రం అడుగున నిర్మించారు. ఈ సొరంగం కారణంగా ప్రయాణ సమయం 45 నిమిషాల నుంచి 10 నిమిషాలకు తగ్గింది. మొత్తం రెండు సొరంగాలు సిద్ధం చేయగా ఒకటి ప్రస్తుతం వినియోగంలో ఉంది. 12.19 మీటర్ల వ్యాసం ఉన్న ఈ సొరంగాలను నీటి ఉపరితలానికి 12 నుంచి 20 మీటర్ల లోతున నిర్మించారు. దేశంలో సముద్రం అడుగున నిర్మించిన సొరంగ మార్గంగా ఈ మార్గం అరుదైన గుర్తింపు సొంతం చేసుకుంది.

# తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది.

ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ.



పి.సైదులు

ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## చిన్ననాగారం ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు

### -తరలివచ్చిన ఇనుగుర్తి,కోమటిపల్లి గ్రామస్తులు



**తొలి అక్షరం/ఇనుగుర్తి,మే29:**మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్ననాగారం లోని శ్రీ ముత్యాలమ్మ దేవస్థానం ముత్యాలమ్మ తల్లికి మండలంలోని ఇనుగుర్తి, కోమటిపల్లి గ్రామాల కు చెందిన ప్రజలు బుధవారం ఘనంగా బోనాలు చేశారు.ప్రతి సంవత్సరం తరహాలోనే వాహనాలు,ఎడ్లబండ్లలో తరలివచ్చి దేవస్థానం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.లోకపావని అయిన ముత్యాలమ్మ తల్లికి పట్నాలు వేశారు.డప్పు,చప్పుళ్ల తో శివసత్తుల పూనకాల మధ్య మహిళలు బోనాలను ఎత్తుకొని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రదక్షిణలు చేసి అమ్మవారికి చెల్లించి,మొక్కులు తీర్చుకున్నారు.వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో ఆయురారోగ్యాలతో గ్రామాలు విలసిల్లాలని భక్తులు అమ్మవారిని వేడుకున్నారు.

## ఆకస్మిక తనిఖీలు చేసిన వ్యవసాయ శాఖ అధికారులు



**తొలి అక్షరం/బయ్యారం,మే29:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ అధికారులు పలు విత్తన షాపులపై ఆకస్మిక తనిఖీలు చేశారు.వానకాలం సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో బుధవారం బయ్యారం మండలంలో బయ్యారం,కొత్తపేట గ్రామాల్లో డివిజనల్ ఏడిఏ మహబూబాబాద్ ముప్పిడి శ్రీ లక్ష్మీ నారాయణ ఆకస్మికంగా విత్తన షాపులను తనిఖీలు చేశారు.ఈ తనిఖీలో భాగంగా ధరల పట్టిక,స్టాక్ బోర్డ్,స్టాగ్ రిజిస్టర్ క్యాష్ బిల్,ప్రిన్సిపుల్ సర్టిఫికెట్స్ అన్నిటిని ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం బయ్యారం,మదిన ట్రేడర్స్,బిస్మిల్లా ట్రేడర్స్ షాపులలో వెరిఫై చేశారు.అనంతరం షాపులలో రైతు వారి వివరాల రిజిస్టర్ మైంటైన్ చేయనందున షాపు యజమానుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ కమిషనర్ కొత్తగా రైతు వారి వివరాల రిజిస్టర్ ప్రవేశపెట్టడం జరిగినది. అందువలన విత్తన షాప్ యజమాలు ఏడీఏ రెండు రోజులే సమయం ఇచ్చినందువల్ల రాబోయే రెండో రోజుల్లో రిజిస్టర్ తెచ్చుకొని పకడ్బందీగా రోజువారి విధిగా మెయింటైన్ చేయాలని చెప్పడం జరిగింది.ఈ తనిఖీల్లో ఏడీఏ,వెంట బయ్యారం మండల వ్యవసాయ అధికారి బానోత్ రాంజీ పాల్గొన్నారు.

## పిండిప్రోలు లో కుక్కల హల్చల్ కుక్క కాటు తో ఐదుగురికి తీవ్ర గాయాలు

**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే29:**తిరుమలాయపాలెం మండల పరిధిలోని పిండిప్రోలు గ్రామంలో వీధి కుక్కలు హల్చల్ చేస్తూ ఐదుగురు వ్యక్తులను గాయపరిచిన సంఘటన బుధవారం జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి పిండిప్రోలు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పోలే బోయిన వీరబాబు ఇంట్లో నుండి బజారుకు నడిచి వస్తుండగా ఒక్కసారిగా వీధి కుక్క మీద పడి కాటు వేసి గాయపరిచింది.వీరబాబు తో పాటు మరో నలుగురు వ్యక్తులను కుక్క కాటు వేసి గాయపరిచింది దీంతో గ్రామం లో చిన్నపిల్లలు ప్రజలు ఇంటి నుండి బయటకు రావాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. గ్రామాలలో వీధి కుక్కలను పట్టి కుక్కల సంరక్షణ కేంద్రాలకు తరలించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తొలి అక్షరం/నర్సింహులపేట,మే29:**నర్సింహులపేట మండల కేంద్రంలోని ఎంఆర్సి కార్యాలయంలో టిపిటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.రిటైర్డ్ టీచర్ చంద్రా రెడ్డి టిపిటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిల్లా కమిటీ సభ్యులు వెంకట్రాం నరసయ్య మాట్లాడుతూ..తెలంగాణ ఆవిర్భావానికి ముందు ఏపీటీఎఫ్ గా ఉన్న సంఘం ఆవిర్భావం తర్వాత టిపిటిఎఫ్ గా మారి ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై అవిశ్రాంతంగా పోరాడుతుందని అన్నారు. మరియు టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ మాట్లాడుతూ..ప్రభుత్వం ఉపాధ్యాయుల ప్రమోషన్స్, ట్రాన్స్ పర్ లను జూన్ నెలలోగా పూర్తి చేయాలని, ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేయాలని,317 జివో బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సబ్ కమిటీ సభ్యులు మోహన్,బిక్షం,ఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం




**తొలి అక్షరం/నర్సింహులపేట,మే29:**ప్రజలకు నాణ్యమైన విద్యుత్ ను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్ అశోక్ కుమార్ పేర్కొన్నారు.బుధవారం మండలంలోని పెద్ద నాగారం 33/11 కేవీ కేంద్రాన్ని సందర్శించి పలు విషయాలను అధికార్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఈదురు గాలులు, తుఫాన్ లు వచ్చినప్పుడు విద్యుత్ శాఖ సిబ్బంది జాగ్రత్తలు తీసుకోవాలి వ్యవసాయానికి నిరంతర విద్యుత్ అందజేస్తామని తెలిపారు.ఆయన వెంట ఏస్ఈ నరేష్, డిఈ మధుసూదన్,ఏడీఈలు లోకనాద్ రెడ్డి,పాపి రెడ్డి,ఏఈలు పాండు నాయక్,ప్రవీణ్, అజయ్,విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

### -కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం,మే29:** పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి భారతదేశానికి ప్రధానమంత్రి కావడం ఖాయమని కాంగ్రెస్ మండల నాయకులు ఉన్నం రాజశేఖర్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ...గాంధీ కుటుంబం మొదటి నుంచి దేశానికి ఎన్నో త్యాగాలు చేసిందని దేశం కోసం ప్రాణాలు సైతం పోగొట్టుకున్నారని అన్నారు.అలాంటి కుటుంబం నుండి వచ్చిన యువనేత రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతున్నారని ఆశాభావం వ్యక్తంచేశారు.భారతదేశంలోని పేద,మధ్యతరగతి రైతులు మహిళలు యువతి యువకుల సమస్యలు తెలుసుకోవడానికి భారత్ జూడో యాత్ర నిర్వహించి దేశమంతటా పాదయాత్ర చేసిన తొలి వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమేనని తెలిపారు.నిరుపేదలు రైతులు మహిళలు నిరుద్యోగులకు న్యాయం చేయాలని భారత్ న్యాయ్ యాత్ర చేపట్టిన యాత్ర చేపట్టిన వ్యక్తి రాహుల్ గాంధీ అని ఆయన అన్నారు.కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే దేశంలో రైతులందరికీ ఒకేసారి రుణమాఫీ చేస్తుందన్నారు.ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో బీజేపీ ప్రభుత్వం నల్లధనాన్ని వెలికి తీస్తామని అందుకే నోట్ల రద్దు కార్యక్రమం చేపట్టి దేశ ప్రజలకు ప్రతి ఒక్కరికి బ్యాంకు అకౌంట్లో 15 లక్షల రూపాయలు వేస్తామని చెప్పిన బీజేపీ ప్రభుత్వం డబ్బులు వేయకుండా ప్రజలను మోసం చేసిందన్నారు. బిజేపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు మాత్రం లక్షల కోట్ల రుణమాఫీ చేస్తుంది.కానీ రైతులకు మాత్రం రుణమాఫీ చేయడానికి ప్రభుత్వం పైన ఆర్థిక భారం పేరుతో రైతులకు అన్యాయం చేస్తుందని తెలిపారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలే కేంద్రంలో కూడా ఇలాంటి ఫలితాలు పునరా వృతం కావడం ఖాయమని ఆయన అన్నారు.

## చనిపోయిన గొర్రెల బాధితులను పరామర్శించిన డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్



**అక్షరం/తిరుమలాయపాలెం,మే29:** తిరుమలాయపాలెం మండలం రాజారం లో ఇటీవల కలుపు మందు కొట్టిన పెసర చేలో మేత మేసి అమాయక మూగజీవాలైన గొర్రెలు దాదాపు 200కు పైగా మృత్యువాత పడిన విషయం విదితమే. బుధవారం అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,రాష్ట్ర నాయకులు దుబాకుల శ్రీనివాస్, తిరుమలాయపాలెం మండలం గొర్రెల సంఘం అధ్యక్షులు దొడ్డి సాంబయ్య గొర్రెల బాధితులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ....రసాయనిక మందులు వాడిన చేనులోకి మేతకు వెళ్లి గొర్రెలు చనిపోవడం చాలా దురదృష్టకరమని కేవలం గొర్రెల వృత్తి పైన ఆధారపడి జీవించే కుటుంబాలు 30 లక్షల రూపాయలకు పైగా తీవ్రంగా నష్టపోవడం జరిగిందని విచారం వ్యక్తం చేశారు.గొర్రెల బాధితులకు ప్రభుత్వం తక్షణమే న్యాయం జరిపించాలని డిమాండ్ చేశారు. గతంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి గొర్రెకు ఇన్సూరెన్స్ పథకం ను గత బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేయకున్నట్లయితే గొర్రెలకు బీమా పథకం ద్వారా బాధితులందరికీ న్యాయం జరిగేదని తెలిపారు.బాధితులకు ప్రభుత్వం నుండి సహకారం అందించటానికి,పొంగులేటి శీనన్న ద్వారా కృషి చేస్తానని బాధితులకు మల్లిబాబు యాదవ్ హామీ ఇచ్చారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన 559, 1016 జీవోలను పునరుద్ధరించి జీవాల మేత కొరకు చెరువు శిఖం భూములు,లోతట్టు ప్రాంతాలను సంఘాలకు అప్పగించాలని, రాష్ట్రంలోని ప్రతి గొర్రెకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,ప్రమాదవశాత్తు మరణించిన గొర్రెల కాపరికి 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా గొర్రెలు మంజూరు చేయాలని మల్లి బాబు యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వేల్పుల మల్లయ్య కొమ్ము సైదులు, పేర్ల బయన్న,పేర్ల లింగయ్య,గుండాల సైదులు, గుండాల మల్లయ్య,పేర్ల గాలయ్య, పరాల మల్లయ్య,గుండాల గంగయ్య,పేర్ల బిక్షం,కొమ్ము వెంకన్న,కొమ్ము అంజయ్య,వీరబోయిన మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## తోరూర్ ఎక్సైజ్ పోలీసుల అక్రమ దౌర్జన్యం బాధితులు నునావత్ మార్క్




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,మే29:**తొర్రూర్ మండలం చింతలపల్లి గ్రామ శివారు కొమ్మనపల్లి తండా కాంపోడే తండ చెందిన నునావత్ బీముడు తనకు ఉన్నటువంటి వ్యవసాయ పొలం పనులు చూసుకుంట జీవనం సాగిస్తున్న నునావత్ బీముడు బుధవారం ఎక్సైజ్ పోలీస్ కానిస్టేబుల్ ఇద్దరు సివిల్ డ్రెస్ లో వచ్చి నునావత్ బీముడు పై అక్రమంగా దాడి చేసి మీ పైన ఇదివరకే పాత కేసులు ఉన్నాయని బెదిరించి ఉంటుండగా వారు వారితో వాగ్వాదం చేసుకుంటున్న ఇది అన్యాయం అని చెప్పిన భీముడు వారి వారి పెట్టిన ఇబ్బందులకు భయపడి పురుగుల మందు తాగిన భీముడు తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్మల హాస్పిటల్ చికిత్స పొందుతున్నాడు.అపక అప కార్య స్థితిలో ఉన్న భీముడు తమ భార్యతో పాటు కుటుంబ సభ్యులు తొర్రూర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమంలో తరుణ్,జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్,నునావత్ మార్క్,కుటుంబ సభ్యులు,బంధుమిత్రుల ఆధ్వర్యంలో ఎస్సై ని వివరణ అడగడం జరిగింది.ఎస్సై మాట్లాడుతూ...వారిపై ఇదివరకే పాత కేసులు ఉన్నాయని తమకు ఇచ్చిన ఇన్ఫర్మేషన్ భాగంగా వారి ఇంటి పై వృత్తిలో భాగంగా వెళ్లడం జరిగిందని తెలిపారు.నునావ భీముడు భార్య మాట్లాడుతూ..తన భర్తను దేముడిని మ్యాన్ హ్యాండిల్ చేస్తూ వారితోపాటు వచ్చిన వెహికల్ లో ఐదు లీటర్ల సారా క్యాన్ తీసుకొచ్చి మా ఇంట్లో పెట్టి మా పైన దౌర్జన్యం చేసిన కానిస్టేబుల్ పై ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి యాక్షన్ తీసుకోవాలని నునావత్ మార్కు వారి బంధువులు డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాధితుల కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ విత్తనాల అమ్మకాలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి-ఆర్ఎస్పి డిమాండ్



**తొలి అక్షరం/పర్వతగిరి,మే29:** పర్వతగిరి ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా విత్తన చట్టాలను ఉల్లంఘిస్తూ వ్యాపారులు కల్తీ విత్తనాలను అమ్ముతున్న వారిని గుర్తించి ప్రభుత్వము ముందస్తు చర్యలు తీసుకోవాలని అఖిలభారత రైతు సంయుక్త సభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ (ఆర్ఎస్పి) రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వం డిమాండ్ చేశారు.విత్తనాలు కొనుగోలు విషయంలో రైతులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ సీజన్ లో రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు పురుగుల మందులను సకాలంలో రైతులకు అందించేలా కార్యచరణను ప్రభుత్వము చేపట్టాలని దీనిపై నిర్లక్ష్యం చేసే అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుంచి రాష్ట్రానికి వస్తున్న నకిలీ విత్తనాలను అడ్డుకునేందుకు తనిఖీ బృందాలను ఏర్పాటు చేయాలి కల్తీ విత్తనాలను నిరోధించడానికి రైతు కమిటీల భాగస్వామ్యంతో వ్యవసాయ అధికారులు పోలీసులు టాస్క్ ఫోర్స్ బృందాలు విత్తనాల దుకాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి రాష్ట్ర జిల్లా స్థాయిలో కలెక్టర్ల ద్వారా రైతు సంఘాల ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం సమావేశం ఏర్పాటు చేయుటకు చొరవ చూపవలసిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.
ఈ సమావేశంలో రైతు సంఘ నాయకులు దుబ్బారా సురేందర్,శేషునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ సీజన్ కు రైతులకు నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలి

**-రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేయాలి**

**-స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలి**

**-రైతులు పండించిన పంటలపై గిట్టుబాటు ధర కల్పించాలి**

**-అఖిల భారత రైతుకులి సంఘం ఏఐకేఎంఎస్ కార్యవర్గం డిమాండ్**




**తొలి అక్షరం/నర్సింహులపేట,మే29:**కేంద్ర ప్రభుత్వం దశాబ్ది కాలంలో ఎరువులు, విత్తనాలు పురుగుమందులు 40 శాతం సబ్సిడీ ఇచ్చామని చెప్పడం విడ్డూరంగా ఉందని కార్పోరేట్ శక్తులను ఊడిగం చేసి వ్యవసాయ రంగాన్ని నాశనం చేశారని అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మండల వెంకన్న రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రులు అన్నారు.బుధవారం సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ అమరుడు బట్టు అంజయ్య స్మారక భవన్ మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా నాయకులు చింతా .వెంకన్న అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో వీరు ప్రసంగిస్తూ..ప్రభుత్వాలు సబ్సిడీలను రద్దుచేసి వ్యవసాయాన్ని నుంచి దూరం చేసిందని మరోవైపు కిందటి బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు సర్వరోగ నివారిలా చూపిస్తూ దగా చేసిందని వారన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నిలబెట్టుకోవాలని అలాగే స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి ధాన్యంపై 500 బోనస్ ఇవ్వాలని రైతులు పండించిన పంటలపై గిట్టు గిట్టుబాటు గిట్టుబాటు ధరలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.అలాగే రైతులకు అవసరమైన పరికరాలను సబ్సిడీపై అందించాలని ఈ మధ్యకాలంలో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ సమస్యల పరిష్కారం కై జూన్ 1 నుండి పదో తారీకు వరకు మండల కేంద్రాలలో ముందు ధర్నా తహసిల్దార్లకు వినతి పత్రాలు సమర్పించాలని జూన్ 10న జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించాలని వారు కోరారు.
ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు ఉడుగుల, లింగన్న తోకల,వెంకన్న టి.సమ్మన్న చిర్ర,యాకన్న,ఎన్ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్



**తొలి అక్షరం జడ్చర్ల టౌన్,మే29:**నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలంలో మంగళ వారం ప్రమాదవశాత్తు నీట మునిగిన ఇద్దరు చిన్నారులు పురాన్,మహ్మద్ హుస్సేన్ లు మృతి చెందిన నేపథ్యంలో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ జడ్చర్ల మున్సిపాలిటీలో నివాసం ఉంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహ్మద్ మతిన్ నివాసానికి చేరుకుని సంఘటనా ఎలా జరిగిందని మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ అడిగి తెలుసుకున్నారు, మహ్మద్ మతిన్ నుఅతని పెద్ద సోదరుడు అజ్మత్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వారి ఇద్దరు చిన్నారుల పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అన్నారు.వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్య సాహసాలు అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాల్యా నాయక్,నాగిరెడ్డి,పిట్టల మురళి,ఇంతియాజ్,శ్రీకాంత్, నంద కిశోర్,కరాటే శ్రీను,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల ప్రారంభానికి పనులు పూర్తి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(సైదులు),మే29:**పాఠశాలల పునః ప్రారంభం నాటికి అమ్మ ఆదర్శ పాఠశాల పనులు,యూనిఫాం ల పనులు పూర్తి చేయాలని, నిర్లక్ష్యం తగదని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని మంజులాపూర్ లో మెప్మా ఆధ్వర్యంలో నడుస్తున్న మహిళా సంఘాల టైలరింగ్ కేంద్రాన్ని ఆయన బుధవారం సందర్శించారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ..యూనిఫాం తయారీ ప్రక్రియలో నాణ్యత లోపించరాదన్నారు.విద్యార్థుల నుంచి తీసుకున్న కొలతల ప్రకారమే దుస్తులను సిద్ధం చేయాలని సూచించారు.విద్యా సంవత్సరం ప్రారంభానికిముందే విద్యార్థులకు దుస్తులు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల సంఖ్య, ఇప్పటివరకు తయారైన,తయారు కావాల్సిన వాటి వివరాలు నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిద్దాపూర్ ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు.అమ్మ ఆదర్శపాఠశాల పనులు జూన్ 5వ తేదీ లోపు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, పెండింగ్ పనుల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు.పనులన్ని పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.పనులకు నాణ్యవంతమైన వస్తువులను ఉపయోగించాలని, వంటగదుల్ల నిర్మాణం,నిర్వహణ,నీటిసరఫరా,విద్యుత్, త్రాగు నీటి సౌకర్యాలు, స్లాబ్ ల మరమ్మత్తులు,గ్రిల్స్ ఏర్పాటు, పెయింటింగ్ వంటి పనులు చేపట్టాలని ఆదేశించారు. పనులు త్వరితగతిన పూర్తి చేసి విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం సోన్ మండలం న్యూ వెల్మల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించి గడువులోగా పాఠశాల పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను త్వరగా పూర్తి చేసి పాఠశాలకు పెయింటింగ్ పనులు ప్రారంభించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో డీఈవో డాక్టర్ రవీందర్ రెడ్డి, డీఆర్డీవో విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ రాజు, మెప్మా పీడీ సుభాష్, పంచాయితీ రాజ్ ఈఈ శంకరయ్య, మండల విద్యాశాఖ అధికారులు, మహిళా స్వయం సహాయక సంఘాల మహిళలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వీడని బంగ్లాదేశ్ ఎంపీ డెత్ మిస్టరీ.. రెమాల్ తుఫాన్‌కు కొట్టుకుపోయిన శరీర భాగాలు!



కోల్‌కతా, మే: బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ అనర్ (53) హత్య ఇంకా మిస్టరీగానే ఉంది. చికిత్స నిమిత్తం కోల్‌కతాకు వచ్చిన ఆయన అపార్ట్‌మెంట్‌లో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న బంగ్లాదేశ్ ఇంటెలిజెన్స్ అధికారులకు ఇప్పటి వరకూ ఆయన శరీర భాగాలను గుర్తించలేక పోయారు. ఆయన శరీర అవశేషాలను చిన్న ముక్కలుగా కట్ చేసి పడేయడమే ఇందుకు కారణం. పైగా ఇటీవల కురిసిన వర్షాలకు అవి..
%ద్భుఅస్త్రశ్రీఖఎవంష్త్ర వీూ ఝుంవ%: వీడని బంగ్లాదేశ్ ఎంపీ డెత్ మిస్టరీ.. రెమాల్ తుఫాన్‌కు కొట్టుకుపోయిన శరీర భాగాలు!
బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ అనర్ (53) హత్య ఇంకా మిస్టరీగానే ఉంది. చికిత్స నిమిత్తం కోల్‌కతాకు వచ్చిన ఆయన అపార్ట్‌మెంట్‌లో హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న బంగ్లాదేశ్ ఇంటెలిజెన్స్ అధికారులకు ఇప్పటి వరకూ ఆయన శరీర భాగాలను గుర్తించలేక పోయారు. ఆయన శరీర అవశేషాలను చిన్న ముక్కలుగా కట్ చేసి పడేయడమే ఇందుకు కారణం. పైగా ఇటీవల కురిసిన వర్షాలకు అవి కొట్టుకుపోయి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఎంపీ హత్యను నిర్ధరించుకునేందుకు చివరి ప్రయత్నంగా అపార్టుమెంటులో గుర్తించిన రక్తం నమూనాలను డీఎన్ఏ పరీక్ష ద్వారా నిర్ధారించేందుకు సిద్ధమయ్యారు. డీఎన్ఏ పరీక్ష ద్వారా ఎంపీ కుటుంబీకుల డీఎన్ఐతో పోల్చి చూడటం తప్ప వేరొక మార్గం లేదని బంగ్లాదేశ్ దర్యాప్తు బృందం వెల్లడించింది. వర్షం తగ్గుముఖం పట్టడంతో ఆయన శరీర భాగాల కోసం కాలువలో వెతికే ప్రక్రియను మళ్లీ మొదలుపెట్టినట్లు తెలిపారు.కాగా బంగ్లా అవామీ లీగ్ ఎంపీ అన్వరుల్ మే 17 నుంచి కనిపించకుండా పోయిన సంగతి తెలిసిందే. ఆయనను కోల్‌కతా శివారులోని న్యూ టౌన్‌లోని ఓ అపార్టుమెంటులో హత్య చేసి, శరీర భాగాలను కాలువలో పడేసి ఉంటారని దర్యాప్తు చేస్తున్న కోల్‌కతా సీఐడీ పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఆయన శరీర భాగాలు దొరకని పక్ష్యంలో చివరి ఆప్షన్‌గా డీఎన్ఏ టెస్ట్ నిర్వహిస్తామని కోల్‌కతాకు వచ్చిన ఢాకా పోలీసధికారులు తెలిపారు. ఎంపీ అనార్ మరణంపై దర్యాప్తు చేసేందుకు ఢాకా మెట్రోపాలిటన్ పోలీస్ డిటెక్టివ్ బ్రాంచ్‌కు చెందిన ముగ్గురు సభ్యుల బృందం కోల్‌కతాలో ఉంది. ఈ బృందానికి డిటెక్టివ్ బ్రాంచ్ చీఫ్ మహ్మద్ హరున్-ఆర్-రషీద్ నాయకత్వం వహిస్తున్నారు.కోల్‌కతా పోలీసుల విపత్తు నిర్వహణ బృందం మంగళవారం రాజర్‌హట్ సమీపంలోని వినోద ఉద్యానవనానికి ఆనుకుని ఉన్న బాగ్జోలా కాలువలో ఎంపీ శరీర అవశేషాల కోసం వెతుకులాట ప్రారంభించారు. అయితే సోమవారం రెమాల్ తుఫాను వల్ల కురిసిన భారీ వర్షాల కారణంగా శరీర భాగాలను కనుగొనడం కష్టతరంగా మారింది. శరీర భాగాలను చిన్న భాగాలుగా నరికడం వల్ల, వాటిని జంతువులు తినే అవకాశం ఉంది. అంతేకాకుండా బాగ్జోల కాలువలో మురికి నీరు కారణంగా శరీర భాగాలు పాడైపోయే అవకాశం ఉందని ఓ పోలీసు అధికారి చెప్పారు. కాలువలో ఎంపీ శరీర భాగాలను గుర్తించడానికి డైవర్లను నియమించారు.బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ అనర్ (53) హత్య కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతుంది. ఇప్పటి వరకూ ఆయన మృతదేహానికి సంబంధించిన ఆనవాళ్లు ఒకటి కూడా దొరకలేదని చెబుతున్న ఇంటెలిజెన్స్ అధికారుల చేతికి కీలక ఆధారం దొరికింది. కోల్‌కతాలో ఎంపీ హత్యకు గురైనట్లు అనుమానిస్తున్న అపార్ట్‌మెంట్ సెప్టిక్ ట్యాంక్‌లో దాదాపు మూడున్నర కిలోల మాంసం ముద్దలు లభ్యమయ్యాయి...
%ద్భుఅస్త్రశ్రీఖఎవంష్త్ర వీూ ఝుంవ%: బంగ్లాదేశ్ ఎంపీ హత్య కేసులో కీలక మలుపు.. అపార్ట్‌మెంట్ సెప్టిక్ ట్యాంకులో దొరికిన
%కోల్‌కతా, మే 29: బంగ్లాదేశ్ ఎంపీ అన్వరుల్ అజీమ్ అనర్ (53) హత్య కేసులో దర్యాప్తు ముమ్మరంగా సాగుతుంది. ఇప్పటి వరకూ ఆయన మృతదేహానికి సంబంధించిన ఆనవాళ్లు ఒకటి కూడా దొరకలేదని చెబుతున్న ఇంటెలిజెన్స్ అధికారుల చేతికి కీలక ఆధారం దొరికింది. కోల్‌కతాలో ఎంపీ హత్యకు గురైనట్లు అనుమానిస్తున్న అపార్ట్‌మెంట్ సెప్టిక్ ట్యాంక్‌లో దాదాపు మూడున్నర కిలోల మాంసం ముద్దలు లభ్యమయ్యాయి. ఆ మాంసం ముద్దలను పరీక్షల కోసం ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు. ఆ మాంసం ముద్దలు అన్వరుల్ అజీమ్‌కు చెందినవా.. కావా.. అనే సంగతి ఫోరెన్సిక్ పరీక్ష, డీఎన్ఏ టెస్టుల్లో బయటపడనుంది.ఎంపీ అన్వరుల్ హత్యకు గురైనట్లు అనుమానిస్తున్న అపార్ట్‌మెంట్‌లోని సెప్టిక్ ట్యాంక్‌ను ఇటీవల పశ్చిమ బెంగాల్ సీఐడీ బృందాలు తనిఖీ చేశాయి. అందులో మాంసపు ముద్దలు ఉన్నట్లు గుర్తించారు. మొత్తం మూడున్నర కిలోల మాంసం ముద్దలు, కొన్ని వెంట్రుకలు అందులో లభ్యమైనట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ఎంపీ హత్యకు గురైన ఫ్లాట్‌లోని బాత్‌రూమ్ ద్వారా రక్తం మురుగునీటి పైపుల ద్వారా వెళ్లినట్లు తెలిపారు. మురుగునీటి పైపులైన్లు, సెప్టిక్ ట్యాంకును పరిశీలించగా మాంసపు ముద్దలు బయటపడినట్లు డిటెక్టివ్ డిపార్ట్‌మెంట్ చీఫ్ హరున్-ఆర్-రషీద్ తెలిపారు.

బంగ్లాదేశ్ అధికార పార్టీ అవామీ లీగ్‌కు చెందిన ఎంపీ అన్వరుల్ అజీమ్ చికిత్స కోసం మే 12న కోల్‌కతాలోని తన స్నేహితుడికి చెందిన అపార్ట్‌మెంట్‌లో బస చేశారు. ఆ తర్వాత కొన్ని రోజులకు అంటే మే 17 నుంచి ఆయన కనిపించకుండా పోయారు. ఓ మహిళ ద్వారా హనీట్రాప్‌లోకి దింపి, కోల్‌కతాలోని న్యూ టౌన్ అపార్టుమెంటులో గొంతు నులిమి చంపి, అనంతరం ఆయన మృదేహాన్ని ముక్కలుగా నరికి వివిధ ప్రాంతాల్లో విసిరికేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ హత్య చేసిన నిందితుల్లో ముగ్గురు ఇప్పటికే పోలీసులు అరెస్టు చేసి విచారిస్తున్నారు. ఎంపీ హత్య అనంతరం శరీరాన్ని 80 ముక్కలుగా చేసి, వాటికి పసుపు, మసాలాలు కలిపి కోల్‌కతాలోని బాగ్జోలా కాలువ, ఇతర ప్రాంతాల్లో పడేసినట్లు నిందితులు తెలిపారు. నిందితుల సమాచారం మేరకు పోలీసులు ఆయన శరీర భాగాల కోసం ముమ్మరంగా గాలిస్తున్నారు. అయితే వాటిని గుర్తించడం పోలీసులకు కష్టసాధ్యంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాలతోపాటు, జంతువులు కూడా వాటిని తినే అవకాశం ఉందని పోలీసులు భావిస్తున్నారు. ఈ హత్య కేసులో ఎంపీ స్నేహితుడు అక్తరుజ్జమాన్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు.

# భారత సరిహద్దు వెంబడి చైనా కుటిల యత్నాలు.. పుట్టగొడుగుల్లా సైనిక గ్రామాలు!

డ్రాగన్ కంట్రీ కంత్రి పనులకు అడ్డుకట్ట పడటంలేదు. ఎప్పుడూ ఏదో ఒక రూపంలో ప్రపంచవ్యాప్తంగా ఆందోళన క్రియేట్ చేస్తోంది. ఇప్పటికే ప్రపంచంలోని అనేక దేశాలు చైనాపై గూఢచర్యం, హ్యాకింగ్ ఆరోపణలు చేస్తూనే ఉన్నాయి. మరోవైపు అరుణాచల్‌పై అడపాదడపా వాతం పట్టుకుని, మూర్ఛరోగిలా గిలాగిలా కొట్టుకోవడం చైనాకు అలవాటే పోయింది. నైన్టీన్ ఫిఫ్టీస్ తర్వాత హిందీ-చీనీ భాయీభాయీ అంటూ చాచానెహ్రూ ఇచ్చిన నినాదం.. ఆ తర్వాత వన్‌సైడ్ లవ్వుగా మిగిలిపోయింది.
రెండు దేశాల మధ్య 3500 కిలోమీటర్ల సరిహద్దు వివాదం కారణంగా 1962లో చైనాతో నేరుగా యుద్ధమే చెయ్యాల్సి వచ్చింది. టిబెట్‌తోపాటు అరుణాచల్ కూడా తమదే అంటూ తమ ఇంటర్నేషనల్ మ్యాపుల్ని చూపించేది. ఇక్కడ భారత దేశంలోనే అతిపెద్ద బౌద్ధ మందిరం ఉన్న తవాంగ్ ఉత్తర భాగం కూడా తమదేనని చెప్పుకునేది చైనా. 1962 యుద్ధంలో గెలిచినా తవాంగ్ నుంచి వెనక్కు వెళ్లిపోయింది చైనా. ఆ తర్వాత భారత్ ఈ ప్రాంతంపై పూర్తిగా పట్టు సాధించింది.
అయితే తాజాగా భారత్‌తో సరిహద్దుకు సమీపంలో డ్యూయల్ యూజ్ గ్రామాలను నిర్మించడంలో చైనా బిజీగా ఉంది. ఇది కాకుండా, సైనిక సౌకర్యాల నెట్‌వర్క్‌ను విస్తరిస్తోంది కంత్రీ కంట్రీ. నిర్జనమైన, ఎవరు చేరుకోలేని హిమాలయాలలో, చైనా భారతదేశంతో తీవ్ర వివాదాస్పద సరిహద్దులో వందలాది గ్రామాలను నిర్మిస్తోందని వాషింగ్టన్ థింక్ ట్యాంక్ సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ (%జూ×ూ%) మే 16న ఒక కొత్త నివేదిక పేర్కొంది. జియోస్పేషియల్ డేటా ప్రొవైడర్ సెంటినెల్ హబ్ నుండి వచ్చిన ఉపగ్రహ చిత్రాలు 2022 %-% 2024 మధ్య దాని విస్తరణను చూపుతున్నాయి న్యూస్‌వీక్ పేర్కొంది.భారత్ విషయంలో చైనా తన దమననీతిని ప్రదర్శిస్తునే ఉంది. ఇటీవల విడుదల చేసిన 2023 ప్రామాణిక మ్యాప్‌లో మొత్తం అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రం, అక్సాయ్ చిన్ ప్రాంతమంతా తమ భూభాగమని చైనా ప్రకటించుకుంది. ఆగస్టు 28న విడుదల చేసిన ఈ మ్యాప్‌లో అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని దక్షిణ టిబెట్‌గా పేర్కొంది. 1962 యుద్ధంలో ఆక్రమించుకున్న అక్సాయ్ చిన్ ప్రాంతం తమదని చైనా పేర్కొంది. అంతే కాదు తైవాన్, వివాదాస్పద దక్షిణ చైనా సముద్రాన్ని కూడా తమ భూభాగమేనని మ్యాప్ ద్వారా చైనా చూపింది. చైనా సర్వేయింగ్, మ్యాపింగ్ పబ్లిసిటీ డే వేడుకల్లో భాగంగా చైనా ఈ మ్యాప్ విడుదల చేసింది. మరో వైపు అరుణాచల్ ప్రదేశ్ ఎప్పుడూ తమ భూభాగమేనని, అది ఎప్పటికీ అలాగే ఉంటుందని అనేక సందర్భాల్లో భారత్ స్పష్టం చేసింది.
కానీ తాజాగా %జూ×ూ% నివేదిక ప్రకారం అరుణాచల్ ప్రదేశ్ సమీపంలోని నాలుగు వేర్వేరు ప్రదేశాలలో సైనిక, ద్వంద్వ వినియోగ గ్రామ మౌలిక సదుపాయాల విస్తరణను చేపట్టినట్లు వెల్లడించింది. ఇది యారోతో పాటు జువాంగ్నాన్, మజిదున్‌కున్, కుయికియోంగ్‌మెన్‌లలో సైనిక సౌకర్యాలను విస్తరించినట్లు వెల్లడించింది. అరుణాచల్ భారతదేశంలో అంతర్భాగమైన ప్రాంతం. అయితే చైనా దానిని తమ భూభాగంగా పేర్కొంటోంది. గ్రేజోన్ వ్యూహంతో సరిహద్దులో చైనా గ్రామాలను నిర్మిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు రహస్యంగా దూకుడు సైనిక దళాలను ఈ ప్రాంతంలో మోహరించవచ్చని హెచ్చరించారు.సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ అండ్ స్ట్రాటజిక్ స్టడీస్ 2018 %-% 2022 మధ్య, చైనా 624 'జియోకాంగ్' గ్రామాలను నిర్మించిందని, ఇక పనులు కొనసాగుతున్నాయని తెలిపింది. భారత సరిహద్దులో సైనికుల మధ్య ఘర్షణ జరగడంతో ఉద్రిక్తత కొనసాగుతోంది. డిసెంబర్ 2020లో చైనా, భారత్ సైనికుల మధ్య యుద్ధం జరిగింది. 1962లో సరిహద్దు విషయంలో ఇరు దేశాల మధ్య యుద్ధం జరిగింది. గత మూడేళ్లుగా ఘర్షణలు కూడా పెరుగుతున్నాయి. సరిహద్దు వివాదానికి స్పష్టమైన పరిష్కారం లభించలేదని నిపుణులు చెబుతున్నారు. పెరుగుతున్న సైనికీకరణ కారణంగా రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకుంటోంది.సరిహద్దు దగ్గర వేగంగా అభివృద్ధి చెందడం చైనా మౌలిక సదుపాయాల కల్పనకు నిదర్శనం. గతేడాది యారావో సమీపంలో కొత్త రోడ్డు, రెండు హెలిప్యాడ్‌లు కూడా నిర్మించారు. 3,900 మీటర్ల ఎత్తులో ఉన్న యారావోలో కఠినమైన వాతావరణ పరిస్థితులు ఉన్నందున, చైనా 2022 డిసెంబర్ నాటికి కొత్త భవనాలను నిర్మించగలిగిందని నివేదిక పేర్కొంది. టిబెటన్, హాన్ జనాభా కలయికతో చైనా సరిహద్దు ప్రాంతాలలో జనాభాను కూడా మారుస్తోందని నిపుణులు అంటున్నారు.

# మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదు

**తొలి అక్షరం/మరిపెడ,మే29:**మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం మతిస్థిమితం లేని మైనర్ బాలికపై అత్యాచారయత్నానికి ప్రయత్నించిన వ్యక్తి పై ఫోక్సో కేసు నమోదయినట్లు మరిపెడ ఎస్సై తాహెర్ బాబా బుధవారం తెలిపారు. బాధిత బాలిక బందువుల పిర్యాదు మేరకు మండలంలోని తండ ధర్మారం శివారు లచ్చితండాకు చెందిన వ్యక్తిపై ఫోక్సో కేసు నమోదుచేసి విచారణ చేపట్టినట్టు పేర్కొన్నారు.

# ఆశ దోశ.. ఆ ప్రచారంతో పోస్టాఫీసుకు పోటెత్తిన మహిళలు.. చివరకు పోలీసులు రంగ ప్రవేశం



అదిగో తోక అంటే ఇదిగో పులి అనే నేచర్ మనిషి సొంతం. ఇక ఒక చిన్న పని చేస్తే చాలు డబ్బులు వస్తాయనే పుకారు వినిపిస్తే పరిస్థితి ఎలా ఉంటుంది..అంటే తాజా సంఘటన సజీవ సాక్షంగా నిలుస్తుంది. మహిళలు పొదుపు ఖాతా తెరిస్తే చాలు ఒకొక్కరికి 8 వేల రూపాయలు వస్తాయని.. అది కూడా సోమవారం లాస్ట్ డే అని తెలిసింది. ఇంకేముందు పోలో మంటూ ఆడవారు పోస్టాఫీసుకు క్యూలు కట్టారు. దీంతో ఆ పోస్టాఫీసులో పని చేస్తున్న సిబ్బంది తల ప్రాణం తోకకు వచ్చింది. ఈ సంఘటనకు వేదికగా బెంగళూరు మారింది.
అదిగో తోక అంటే ఇదిగో పులి అనే నేచర్ మనిషి సొంతం. ఇక ఒక చిన్న పని చేస్తే చాలు డబ్బులు వస్తాయనే పుకారు వినిపిస్తే పరిస్థితి ఎలా ఉంటుంది..అంటే తాజా సంఘటన సజీవ సాక్షంగా నిలుస్తుంది. మహిళలు పొదుపు ఖాతా తెరిస్తే చాలు ఒకొక్కరికి 8 వేల రూపాయలు వస్తాయని.. అది కూడా సోమవారం లాస్ట్ డే అని తెలిసింది. ఇంకేముందు పోలో మంటూ ఆడవారు పోస్టాఫీసుకు క్యూలు కట్టారు. దీంతో ఆ పోస్టాఫీసులో పని చేస్తున్న స్బింది తల ప్రాణం తోకకు వచ్చింది. ఈ సంఘటనకు వేదికగా బెంగళూరు మారింది.బెంగుళూరులో సోమవారం (మే 27) వేలాది మంది మహిళలు పొదుపు ఖాతాలను తెరవడానికి జనరల్ పోస్ట్ ఆఫీస్ (%ుూ%)లో క్యూ కట్టారు. ఇలా పొదుపు ఖాతా తెరవడం వలన ఒక్కొక్కరికి 8,000 రూపాయలు లభిస్తాయని.. అది కూడా రాజకీయ పార్టీలు పోస్టాఫీసు ఖాతాల్లోకి 8,000 రూపాయలు బదిలీ చేస్తున్నాయని వాట్సాప్ గ్రూపుల్లో ఒక మెసేజ్ పుకారు షికారు చేసింది. ఇంకేముందు పోస్టాఫీసులో ఖాతా తెరచేందుకు భారీ సంఖ్యలో మహిళలు చేరుకున్నారు. దీంతో అక్కడ పరిస్థితి ఘోరంగా మారింది. ఒక్కసారిగా వేలాది మహిళలు రావడంతో ఖాతాను తెరచే ప్రక్రియను సులభతరం చేయడానికి జనరల్ పోస్ట్ ఆఫీస్ అదనపు సిబ్బందిని నియమించాల్సి వచ్చింది. నివేదికల ప్రకారం తెల్లవారుజామున 3 గంటలకు మొదలైన ఖాతాదారుల రద్దీని నియంత్రించడానికి పోస్టాఫీస్ సిబ్బంది పోలీసుల సహాయాన్ని కోరింది.ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ కింద తెరిచిన ప్రతి ఖాతాలో పోస్టల్ డిపార్ట్‌మెంట్ డబ్బును జమ చేస్తుందని గత వారం రోజులుగా వాట్సాప్, ఆర్‌డబ్ల్యుఎలలో పుకార్లు వ్యాపించాయి.ఈ ప్రయోజనాన్ని పొందాలంటే ఖాతా తెరవడానికి సోమవారం చివరి రోజు అని మెసేజ్ లో ఉంది. దీంతో భారీ సంఖ్యలో మహిళలు జనరల్ పోస్ట్ ఆఫీస్ వద్దకు చేరుకున్నారు.టైమ్స్ ఆఫ్ ఇండియా ప్రకారం.. జనరల్ పోస్ట్ ఆఫీస్ చీఫ్ పోస్ట్‌మాస్టర్ %ఎవీ% మంజేష్ ఆఫీసు ఎంట్రీ గేట్ల వద్ద "పోస్టాఫీస్ ఎటువంటి నగదు ప్రోత్సాహకాలను ప్రకటించలేదని, తపాలా శాఖ నుంచి ఎటువంటి ప్రకటన వెలువడలేదని పోస్టర్‌లను అతికించినది. అయినా సరే ఈ విషయాన్ని పట్టించుకోకుండా భారీ సంఖ్యలో మహిళలు నగదు ప్రోత్సాహం అందుతుందని ఆశతో పోస్టాఫీస్ వద్ద ఖాతా తెరవడానికి పోటెత్తారు.
జనరల్ పోస్ట్ ఆఫీస్ లోని ఒక అధికారి ఈ విషయంపై మాట్లాడుతూ.. వాస్తవానికి తాము సగటున రోజూ 100 నుంచి 200 ఖాతాలను తెరుస్తామని చెప్పారు. అయితే గత ఒక వారంలో మేము %ుూ%లో రోజులో 700 నుంచి 800 ఖాతాలను ప్రారంభించామని వెల్లడించారు.

# ఫేమస్ అవ్వాలని ప్రమాదకర పాముతో పోజులు.. కట్‌చేస్తే.. ఊహించని షాక్.. టెర్రిబుల్ వీడియో



వారిద్దరూ పాములు పట్టేవారు.. అయితే.. ఎవరైన ప్రమాదంలో ఉంటే వారి దగ్గరకు వెళ్లి పాములను రెస్క్యూ చేయాలి.. కానీ.. అలా కాకుండా.. ఈ స్నేక్ క్యాచర్స్ ఓ అరుదైన పాముతో ఆటలాడుకున్నారు.. ర్యాట్ స్నేక్‌ను ఓ ఇంటినుంచి రెస్క్యూ చేశారు.. అనంతరం నిర్మానుష్య ప్రదేశానికి వెళ్లి ఫొటోలకు పొజులిచ్చారు.. వీడియోలు తీసుకుంటూ ఎంజాయ్ చేశారు.. చివరకు ఈ విషయం అటవీశాఖ అధికారుల దృష్టికి వెళ్లడంతో.. వారు దిమ్మతిరిగేలా షాకిచ్చారు.. ఈ ఘటన తమిళనాడులోని కోయంబత్తూరులో చోటుచేసుకుంది.. రెస్క్యూ చేసిన ర్యాట్ స్నేక్ ను ప్రదర్శించి, దాని వీడియోను సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసినందుకు ఇద్దరు వ్యక్తులు చిక్కుల్లో పడ్డారు. ఎనిమిది అడుగుల పొడవున్న ఇండియన్ ర్యాట్ స్నేక్ ను చట్టవిరుద్ధంగా నిర్వహించడం, దాని వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం వంటి ఆరోపణలపై కోయంబత్తూరు పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.అటవీ శాఖ తెలిపిన వివరాల ప్రకారం.. మే 22న పులియాకుళానికి చెందిన పాములు పట్టేవారు అబ్దుల్ రెహమాన్ అలియాస్ సంజయ్, చిన్నవేదంపట్టికి చెందిన మహేశ్వరి.. ఓ ఇంటి నుంచి పామును రెస్క్యూ చేశారు.. అనంతరం దానితో ఆడుకుంటూ వీడియో తీసి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు. దీంతో వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు."ఇది ర్యాట్ స్నేక్.. ఇది వన్యప్రాణి సంరక్షణ చట్టం, 1972లోని షెడ్యూల్ (పార్ట్ సి) కింద రక్షించబడింది. జంతువులను వేటాడటం మరియు బంధించడాన్ని నిషేధిస్తుంది. కొన్ని రోజుల క్రితం పులియాకుళం ప్రాంతంలోని ఇంట్లోకి ప్రవేశించినప్పుడు వారు పామును రక్షించారు. అటవీ శాఖకు ఇవ్వడానికి ముందు, వారు పామును పట్టుకుని వీడియో చిత్రీకరించి సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేశారు"అని ఒక అధికారి తెలిపారు.ఒక పామును రక్షించినట్లయితే, దానిని వెంటనే గోనె సంచిలో ఉంచాలి. ఏ రూపంలోనూ దానిని ప్రదర్శించకూడదు. ఈ వీడియో అటవీ శాఖకు తెలియడంతో అధికారులు విచారణ చేపట్టారు. మంగళవారం ఇద్దరు వ్యక్తులను డిపార్ట్‌మెంట్ అరెస్టు చేసి బెయిల్‌పై విడుదల చేసిందని అధికారి తెలిపారు.పాములు పట్టేవారు ఎటువంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా అటవీ శాఖ ఇచ్చిన భద్రతా ప్రోటోకాల్‌కు కట్టుబడి ఉండాలి. కానీ, పబ్లిసిటీ కోసం, డబ్బు సంపాదించడం కోసం చాలామంది పాములను ప్రదర్శిస్తుంటారు. అటువంటి వాటిపై చర్యలు తప్పవు అంటూ అటవీ శాఖ అధికారి హెచ్చరించారు.

# బీజాపూర్ లో ఎన్ కౌంటర్: ఇద్దరు నక్సల్స్ మృతి

%రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌లో బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ జరిగింది. పోలీసులు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకోవడంతో ఇద్దరు నక్సల్స్ మృతి చెందారు. భద్రతా బలగాలు, నక్సల్స్ మధ్య ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయి.

## ఎడిటోరియల్

### జయహో భారతీయ సినిమా!

ఒకప్పుడు సత్యజిత్ రే, మృణాల్ సేన్, శ్యామ్ బెనెగల్, రిత్విక్ ఘటక్ వంటి భారతీయ దిగ్గర్శకుల సినిమాలు ప్రపంచవ్యాప్తంగా వేనోళ్ల ప్రశంసలకు పాత్రులయ్యేవి. వాస్తవికతకు దగ్గరగా, సృజనాత్మకత ఉట్టిపడేలా మన దర్శకులు తీసిన ఎన్నో సినిమాలు ప్రపంచ వేదికలపై అవార్డులు, రివార్డులు అందుకున్నాయి. కాలక్రమంలో కమర్షియల్ సినిమాకు ఆదరణ పెరిగింది. గత దశాబ్దకాలంలో మన సినిమాలు దేశవిదేశాల్లో ఆదరణ పొందుతూ, అంతర్జాతీయ వేదికలపై పురస్కారాలు అందుకుంటున్నాయి. ఫ్రాన్స్‌లో తాజాగా జరిగిన కేన్స్ చలన చిత్రోత్సవంలోనూ భారతీయ సినిమాలు విజయకేతనం ఎగురవేసి, భారతీయ నటులు, దర్శకుల సృజనాత్మకతను, ప్రతిభాపాటవాలను ప్రపంచానికి మరోసారి చాటిచెప్పాయి. యువ దర్శకురాలు పాయల్ కపాడియా తొలిసారిగా దర్శకత్వం వహించిన 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్' చిత్రం కేన్స్ రెండో అత్యున్నత పురస్కారమైన గ్రాండ్ ప్రీని సొంతం చేసుకుంది.ఇంత వరకూ ఏ భారతీయ చిత్రమూ ఈ అవార్డును గెలుచుకోకపోగా, ప్రఖ్యాత వార్తా సంస్థ బిబిసి 'చక్కటి కథ, అలరించే భావోద్వేగాలతో మంత్రముగ్ధుల్ని చేసే సినిమా' అంటూ కపాడియా సినిమాని ఆకాశానికెత్తటం ప్రస్తావనార్హం. ఇదే చిత్రోత్సవం 'అన్ సర్టెయిన్ రిగార్డ్' విభాగంలో ప్రదర్శితమైన 'ది షేమ్ లెస్' మూవీలో నటించిన అనసూయ సేన్ గుప్తా ఉత్తమ నటి అవార్డు గెలుచుకోగా, ఉత్తమ లఘు చిత్రంగా చిదానంద తెరకెక్కించిన 16 నిమిషాల నిడివి గల 'సన్ ఫ్లవర్స్ వర్ ది ఫస్ట్ వన్స్ టు నో' చిత్రం పురస్కారాన్ని అందుకుంది. వీటితోపాటు ప్రఖ్యాత సినిమాటోగ్రాఫర్ సంతోష్ శివన్ ను కేన్స్ వేదికపై ప్రతిష్ఠాత్మక పియరె ఆంజెనియక్స్ ఎక్సలెన్స్ అవార్డుతో సత్కరించడం మరో విశేషం. అసలు సిసలైన నటికి అందచందాలతో, గ్లామర్ తో పనిలేదని, మొహంలో హావభావాలు అద్భుతంగా పలికించడమే నటన అని నమ్మి, నటననే వృత్తిగా చేసుకున్న అనసూయ సేన్ గుప్తాలోని ప్రతిభను పసిగట్టిన బల్గేరియన్ దర్శకుడు కాన్ స్టాంటిన్ బొజానోవ్ ఆమెను ప్రధాన పాత్రలో పరిచయం చేస్తూ 'ది షేమ్ లెస్'ను రూపొందించారు.అనసూయ ఆ చిత్రంలో కనబరిచిన ప్రతిభకు కేన్స్ న్యాయనిర్ణేతలు అచ్చెరువొందారట. పాయల్ కపాడియా విషయానికొస్తే, కేన్స్ ఆమెకు కొత్త కాదు. గతంలో ఆమె తీసిన 'ఏ నైట్ ఆఫ్ నోయింగ్ నథింగ్' అనే చిత్రం ఉత్తమ డాక్యుమెంటరీ అవార్డు అందుకుంది. విచిత్రమేమంటే కేన్స్ లో అవార్డులు అందుకున్న పాయల్ కపాడియా, చిదానంద (ఉత్తమ డాక్యుమెంటరీ), సంతోష్ శివన్.. వీరంతా పుణె ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టిఐఐ) పూర్వ విద్యార్థులు కావడం. పుణె సంస్థలో చదువుకుంటున్నప్పుడే పాయల్ సదరు సంస్థకు చైర్ పర్సన్‌గా నియమితులైన బిజెపి నాయకుడు గజేంద్ర చౌహాన్‌కు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో ముందు వరసలో నిలబడి పోరాడి, అనేక కష్టాలు కొనితెచ్చుకుంది. ఆమెకు స్కాలర్ షిప్‌ను నిలిపివేశారు. సంస్థ నుంచి బహిష్కరించేందుకు ప్రయత్నాలు జరిగాయి. ఎఫ్‌టిఐఐ ఆమెపై దాఖలు చేసిన కేసు ఇప్పటికీ కోర్టులో నడుస్తోంది కూడా.కానీ ఇవేవీ ఆమెలోని కార్యదీక్షను, లక్ష్యసాధనను దెబ్బతీయలేకపోయాయి. పాయల్ దర్శకత్వంలో రూపొందిన చిత్రాన్ని కేన్స్‌లో ప్రదర్శించినప్పుడు, ప్రేక్షకులు లేచి నిలబడి ఎనిమిది నిమిషాల సేపు చప్పట్లు కొడుతూ అభినందించారంటే ఈ సినిమా కథాంశం, తీసిన తీరు ఎంత గొప్పగా ఉన్నాయో ఊహించుకోవచ్చు. ఎప్పుడో 75 ఏళ్ల క్రితం చేతన్ ఆనంద్ తీసిన 'నీచానగర్' కేన్స్‌లో అత్యున్నత పామ్ డి ఓర్ పురస్కారాన్ని గెలుచుకుంది. ఆ తరువాత భారతీయ సినిమా ఆ స్థాయిలో ఓ అవార్డు గెలుచుకోవడం ఇదే ప్రథమం.న్న మొన్న దర్శకుడు రాజమౌళి తీసిన 'ఆర్ఆర్ఆర్' సినిమాలోని పాటకు ప్రతిష్ఠాత్మక ఆస్కార్ అవార్డు లభించగా, కార్తికి గొన్జాల్విస్ రూపొందించిన 'ది ఎలిఫెంట్ విస్పరర్స్' ఉత్తమ డాక్యుమెంటరీ లఘు చిత్రంగా పురస్కారాన్ని అందుకుంది. ఇప్పుడు కపాడియా ప్రభృతులు కేన్స్‌లో మూడు అవార్డులు గెలుచుకుని ఆ ఒరవడిని మరింత ముందుకు తీసుకువెళ్లారు. దీన్ని బట్టి, భారతీయ సినిమాకు మహర్దశ పట్టినట్టు కనిపిస్తోంది.

# భగ్గుమన్న అదానీ బొగ్గు స్కామ్



ఫైనాన్షియల్ టైమ్స్‌లో వెలువడిన కథనం ప్రకారం ఇండోనేషియాలో తక్కువ నాణ్యత కలిగిన బొగ్గును 2014లో ఒక మైనింగ్ గ్రూప్ నుండి అదానీ సంస్థ కొనుగోలు చేసింది. ఇండోనేషియా షిప్‌మెంట్‌లో కిలో బొగ్గుకు 3500 క్యాలరీలు కలిగి ఉన్నట్టు ఇన్‌వాయిస్‌లో పేర్కొంది. కానీ అదే షిప్‌మెంట్‌ను తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి విక్రయించేటప్పుడు కిలో బొగ్గుకు 6 వేల క్యాలరీలుగా చూపి, అత్యంత నాణ్యమైన బొగ్గుగా నమ్మించి మోసగించింది.కేంద్ర ప్రభుత్వ పెద్దలకు అదానీకి అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయన్న ఆరోపణలు గత కొన్నేళ్లుగా వస్తున్న సంగతి తెలిసిందే. శ్రీలంక ప్రభుత్వంపై కూడా భారత్ నుంచి ఒత్తిడి వచ్చిందన్న ఆరోపణలు గతంలో సంచలనం కలిగించాయి. అయితే ఆ తరువాత శ్రీలంక అందులో వాస్తవాలు లేవని వివరణ ఇచ్చుకుంది. ఇదిలా ఉండగా అదానీ బొగ్గు స్కామ్ ఇప్పుడు భగ్గుమంటోంది. అదానీ గ్రూపు సరఫరా చేస్తున్న బొగ్గు నాణ్యత తక్కువగా వుందని ఆర్గనైజ్డ్ క్రైమ్ అండ్ కరపన్ రిపోర్టింగ్ ప్రాజెక్టు (ఒసిసిఆర్‌పి) వెల్లడించిన విషయాలు రాజకీయ, అధికార వర్గాల్లో అలజడిని సృష్టించాయి. 2014 జనవరి అక్టోబర్ మధ్య తమిళనాడు తీరంలో దిగిన కనీసం 24 సరకులు వాస్తవానికి తక్కువ ధరకే వున్నాయని ఒసిసిఆర్‌పి వెల్లడించింది. ఇండోనేషియా నుంచి రెండు వారాల సముద్ర యానం తర్వాత ఎన్నూర్ నౌకాశ్రయానికి బల్క్ క్యారియర్ చేరుకుంది.ఇది తమిళనాడు రాష్ట్ర విద్యుత్ సంస్థ కోసం ఉద్దేశించిన 69,925 టన్నుల బొగ్గును తీసుకు వెళుతున్నట్లు ఒసిసిఆర్‌పి తెలియజేసింది. అయితే బొగ్గు ధర మూడు రెట్లు పెరిగి టన్నుకు 91.91 డాలర్లకు చేరుకుంది. నాణ్యత కూడా చాలా తక్కువగా వుందని తేలింది. ఇండోనేషియా నుంచి తక్కువ క్యాలరీలు కలిగిన నాసిరకం బొగ్గును కొనుగోలు చేసి తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (టాన్‌జెడ్ కో)కి ఎక్కువ క్యాలరీలు కలిగిన బొగ్గుగా నమ్మించి విక్రయించే కుంభకోణం ఇప్పుడు బయటపడింది. ఈ కుంభకోణంలో రవాణా ఖర్చులు పోను అదానీ సంస్థ రెండింతలకు పైగా సొమ్ము చేసుకున్నట్టు ప్రముఖ బిజినెస్ డైలీ ఫైనాన్షియల్ టైమ్స్ సంచలన వార్తా కథనం మంగళవారం వెలువడింది. ఇందులో అవినీతి ఆరోపణలతో పాటు పర్యావరణానికి ప్రమాదం కలిగించే అంశం కూడా వెలుగులోకి వచ్చింది. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందించారు. ఇండియా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే ఈ కుంభకోణంపై దర్యాప్తు చేపడతామని, పార్లమెంటరీ సంయుక్త కమిటీచే విచారణ చేయిస్తామని ప్రకటించారు.ఫైనాన్షియల్ టైమ్స్‌లో వెలువడిన కథనం ప్రకారం ఇండోనేషియాలో తక్కువ నాణ్యత కలిగిన బొగ్గును 2014లో ఒక మైనింగ్ గ్రూప్ నుండి అదానీ సంస్థ కొనుగోలు చేసింది. ఇండోనేషియా షిప్‌మెంట్‌లో కిలో బొగ్గుకు 3500 క్యాలరీలు కలిగి ఉన్నట్టు ఇన్‌వాయిస్‌లో పేర్కొంది. కానీ అదే షిప్‌మెంట్‌ను తమిళనాడు జనరేషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీకి విక్రయించేటప్పుడు కిలో బొగ్గుకు 6 వేల క్యాలరీలుగా చూపి, అత్యంత నాణ్యమైన బొగ్గుగా నమ్మించి మోసగించింది. కొనుగోలు చేసిన ధర కన్నా మూడింతలు ఎక్కువ ధరకు అమ్మడం ఇక్కడ గమనించాల్సిన విషయం. అయితే ఇవేవీ ఇక్కడ బయటపడకుండా కేంద్ర ప్రభుత్వ పెద్దలు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు ముమ్మరంగా ఉన్నాయి. దీనికి కారణం ప్రధాని మోడీకి అదానీ అత్యంత సన్నిహితుడు కావడమేనని విపక్షం కాంగ్రెస్ ఆరోపిస్తోంది.ఇదే కాదు అదానీపై జరుగుతున్న అన్ని రకాల దర్యాప్తులు ఇక్కడ బయటపడడం లేదు. 2021 నుంచి 2023 వరకు భారత్‌కు మార్కెట్ ధర కంటే ఎక్కువ రేటుకు బొగ్గును ఎగుమతి చేసేందుకు అదానీ సంస్థ మధ్యవర్తులకే 300 కోట్ల డాలర్లు చెల్లించినట్టు ఫైనాన్షియల్ టైమ్స్ కథనం పేర్కొంది. ఇక బొగ్గు ఆధారిత విద్యుత్ కేంద్రాల చుట్టూ పర్యావరణం ఏ విధంగా నాశనమౌతోందో లాన్సెట్‌లో వెలువడిన అధ్యయనం వెల్లడిస్తోంది. బొగ్గు వాయు కాలుష్యంతో ఏటా 20 లక్షలకు పైగా భారతీయులు ప్రాణాలు కోల్పోతున్నారని 2022లో లాన్సెట్‌లో వెలువడిన అధ్యయనం తేల్చింది. అలాగే ఈ విద్యుత్ కేంద్రాల చుట్టూ వందల కిలో మీటర్ల పరిధిలో శిశు మరణాలు కూడా అత్యధికంగా పెరిగాయని అధ్యయనం పేర్కొంది. ఇంత భారీ ఎత్తున అదానీ బొగ్గు కుంభకోణం జరుగుతున్నా ఇడి, సిబిఐ, ఐటి సంస్థలు మౌనంగా ఉండడాన్ని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తీవ్రంగా ఆక్షేపిస్తున్నారు. ఎన్నికల్లో ఇండియా కూటమికి మద్దతు పెరుగుతుండడం చూసి ఇలాంటి స్కామ్‌లు బయటపడుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కుంభకోణంలో లూటీ అయిన వేల కోట్ల రూపాయలను తిరిగి తప్పనిసరిగా రాబట్టగలుగుతామని ఆయన చెబుతున్నారు.

# పర్యాటకానికి అంతరిక్షమే హద్దు!




మన దేశంలో అంతరిక్ష పర్యాటకానికి ఎనలేని క్రేజ్ ఉంది. భారత దేశంలో చాలా మంది రోదసీ యాత్రలపై ఆసక్తి చూపుతున్నారు.ఈ నేపథ్యంలో 2030 నాటికి దేశంలో తొలిసారి అంతరిక్ష పర్యాటకం ప్రారంభించాలని ఇస్రో ఆలోచన చేస్తోంది. ఈ రోదసీ యాత్ర చేసివచ్చిన వారు తమను తాము వ్యోమగాములుగా పిలుచుకోవచ్చు. కాగా ప్రపంచంలో సామాజిక పరిస్థితులు శరవేగంగా మారుతున్నాయి. ఇటీవలికాలంలో పర్యాటకరంగం అభివృద్ధి చెందింది. ప్రజల్లో కొత్త ప్రదేశాలు చూడాలన్న ఆసక్తే తొలి రోజుల్లో పర్యాటక రంగానికి పునాదిగా ఉండేది. అయితే రానురాను దేశ కాలమాన పరిస్థితులు మారిపోయాయి. రకరకాల కారణాలతో ప్రజలు వేర్వేరు కొత్త ప్రదేశాలకు వెళ్లడం మొదలైంది. దీంతో ప్రపంచవ్యాప్తంగా పర్యాటక రంగం పెరిగింది. అయితే ఇప్పుడు ప్రజల ఆలోచనా ధోరణి మారింది. ఏకంగా అంతరిక్షంలోకి సరదాగా ఓ ట్రిప్ వేయాలన్న కుతూహలం ప్రజల్లోపెరిగింది. ఈ నేపథ్యంలో భవిష్యత్తులో అంతరిక్ష పర్యాటకం సర్వసాధారణం అవుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.తెలుగువాడి కీర్తి మరోసారి విశ్వవ్యాప్తమైంది. తెలుగు వ్యక్తి తోటకూర గోపీచంద్ విజయవంతంగా అంతరిక్ష యాత్రను పూర్తి చేశారు. గోపీచంద్ ఒక పర్యాటకుడిగా అంతరిక్షంలోకి అడుగుపెట్టి వచ్చారు. ఈ సందర్భంగా అంతరిక్ష పర్యాటకం హాట్ టాపిక్ అయింది. అంతరిక్ష పర్యాటకం అనేది ఒక కలలాంటిది. అయితే అసలు ఈ కల సాకారమవుతుందా లేదా అనే ప్రశ్న కూడా గతంలో తెరమీదకు వచ్చింది. అయితే కాలక్రమంలో ఈ కలను సాకారం చేశాయి అంతరిక్షంతో ముడిపడ్డ అనేక కంపెనీలు. ఇది రాత్రికి రాత్రి జరిగింది కాదు. దీని వెనుక ఆయా సంస్థల రాత్రింబవళ్ల కష్టం ఉంది. అంతరిక్ష నిపుణుల స్వేదం ఉంది. వారి తెలివి అలాగే క్రియేటివిటీ ఉంది.'వర్జిన్ గెలాక్టిక్' అమెరికాకు చెందిన ఓ ప్రైవేటు కంపెనీ. అదేదో సాదాసీదా కంపెనీ కాదు. రోదసీ యాత్రలు చేపట్టే ఓ అపురూప కంపెనీయే 'వర్జిన్ గెలాక్టిక్'. 2004లో రిచర్డ్ బ్రాన్సన్ అనే సంపన్నుడు 'వర్జిన్ గెలాక్టిక్ ' పేరుతో ఒక స్పేస్ టూరిజం కంపెనీని స్థాపించాడు. 2021 జులై నెలలో ఓ రోదసీ యాత్ర నిర్వహించింది 'వర్జిన్ గెలాక్టిక్. సంస్థ అధిపతి రిచర్డ్ బ్రాన్సన్‌తోపాటు మరో ఆరుగురు 'విఎస్ఎస్ యూనిటీ- 22' అనే వ్యోమనౌక ద్వారా వినువీధుల్లో విహరించారు. వినువీధుల్లో విహారం తరువాత సురక్షితంగా భూమి మీదకు తిరిగివచ్చారు. ఆన్‌లైన్ దిగ్గజ సంస్థ అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ బెజోస్‌కు కూడా అంతరిక్ష పర్యాటకంతో సంబంధం ఉంది. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ సైతం 2021లో తన సొంత వ్యోమనౌకలో రోదసీ యాత్ర చేశారు. జెఫ బెజోస్ నెలకొల్పిన కంపెనీ 'బ్లూ ఆరిజిన్' ఈ రోదసీ యాత్ర నిర్వహించింది. స్పేస్ ఎక్స్.. ఇది అంతరిక్ష పరిశోధనలకు సంబంధించిన సంస్థ. వివాదాస్పద కార్పొరేట్ దిగ్గజం ఎలన్ మస్క్ స్వంత సంస్థ ఇది. అంతరిక్షంపై తన ఆలోచనలకు అనుగుణంగా ఎలన్ మస్క్, స్పేస్ ఎక్స్ అనే సంస్థను ప్రారంభించాడు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా ఎలన్ మస్క్ పేరు మార్మోగింది. స్పేస్ ఎక్స్%ె% ఒక వినూత్న ప్రాజెక్ట్ అంటారు నిపుణులు. ప్రపంచ వ్యాప్తంగా అంతరిక్ష యాత్ర పరిధి మారుతోంది. అంతరిక్ష యాత్ర మరింత విస్తృతమవుతోంది. రోదసీ యాత్ర కాస్తా స్పేస్ అడ్వెంచర్ మోడల్‌గా అభివృద్ధి చెందుతోంది. అయితే కొన్ని కారణాలతో అందుకు అడ్డంకులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం రాకెట్ ప్రయోగం చాలా ఖరీదైన పరీక్షగా మారింది. కొన్నేళ్లుగా రాకెట్లలో ఉపయోగించే ఇంధనం అలాగే వనరుల ఖర్చు పెరిగింది. రోదసీ యాత్రలు విలాసవంతంగానే కాదు, సాహస యాత్రలుగానూ ఉంటాయి. రోదసీ యాత్రల్లో ప్రయాణీకుల భద్రతపై ఎక్కువ దృష్టి పెట్టాయి సదరు కంపెనీలు.

సహజంగా టూరిజం అంటే అందరికీ ఆసక్తి ఉంటుంది. అయితే అంతరిక్ష పర్యాటకం అంటే మరింత ఆసక్తి ఉంటుంది. అయితే స్పేస్ టూరిజం అందరికీ అందుబాటులో ఉండదు. కేవలం కోటీశ్వరులకు మాత్రమే ఉంటుంది. అంతరిక్ష పర్యాటకానికి సంబంధించిన ధరలను సామాన్యులు ఏమాత్రం భరించలేరు. కేవలం సంపన్నులు అది కూడా కోటీశ్వరులు మాత్రమే రోదసీ యాత్ర టికెట్లు కొంటారు. సహజంగా అంతరిక్షంలోకి రానూపోనూ ఒక్కో టికెట్ ధర కోట్ల రూపాయల్లో ఉంటుంది. 'వర్జిన్ గెలాక్టిక్' కంపెనీ అమ్మిన అంతరిక్ష టికెట్ ఒక్కోటి భారతీయ కరెన్సీలో దాదాపు రూ. 1.86 కోట్లు. 'వర్జిన్ గెలాక్టిక్' కంపెనీ అమ్మిన రోదసీ టికెట్లను కొన్నవారిలో పలువురు హాలీవుడ్ సెలబ్రిటీలు ఉండటం విశేషం. ముందుగా రోదసీ యాత్ర అంటే ఏమిటో అర్థం చేసుకోవాలి. భూమి పైనుంచి దాదాపు తొంభై కిలోమీటర్ల ఎత్తు వరకూ వెళ్లి తిరిగి రావటాన్ని రోదసీలోకి వెళ్లి రావడంగా ప్రస్తుతం భావిస్తున్నారు. మౌలికంగా రోదసీ యాత్రలను అంతరిక్ష చట్టం నియంత్రిస్తుంది. అంతరిక్ష చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా రోదసీ యాత్రలకు అధికారులు అనుమతి ఇస్తారు.మన దేశంలో అంతరిక్ష పర్యాటకానికి ప్రారంభ దశలోనే బోలెడంత క్రేజ్ వచ్చింది. భారత దేశంలో చాలా మంది రోదసీ యాత్రలపై ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో 2030 నాటికి భారత దేశంలో తొలిసారి స్పేస్ టూరిజం ప్రారంభించాలని ఇస్రో యోచిస్తోంది. ఈ రోదసీ యాత్రలో ఒక్కో టికెట్ ధర దాదాపు ఆరు కోట్ల రూపాయలు ఉండే అవకాశముంది. ఈ యాత్ర చేసివచ్చిన వారు తమను తాము వ్యోమగాములుగా పిలుచుకోవచ్చు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ వెల్లడించారు. దేశంలో రోదసీ యాత్రలకు మంచి భవిష్యత్ ఉందంటున్నారు అంతరిక్షరంగ నిపుణులు. అంతరిక్ష యాత్ర%ె% నిస్సందేహంగా లాభదాయకమే అంటున్నారు.

రానున్న రోజుల్లో అంతరిక్షయానం అనేది ఒక ప్రధాన ఆదాయ వనరుగా మారుతుందన్నారు నిపుణులు. స్పేస్ టూరిజానికి వివిధ భారతీయ మంత్రిత్వ శాఖ లు కొత్త పథకాలతో ముందుకు వస్తున్నాయి. కొన్నేళ్లుగా ఆర్థిక వ్యవస్థ వృద్ధికి పర్యాటకం ప్రధాన వనరుగా ఉంది. పర్యాటకం ద్వారా అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని పొందుతున్న భారత దేశం తాజాగా అంతరిక్ష పర్యాటకంపై దృష్టి పెట్టింది. ప్రస్తుతం దేశం ఎదురు చూస్తున్న అత్యంత ఉత్తేజకరమైన పర్యాటక రూపాలలో ఒకటి అంతరిక్ష పర్యాటకం. ఇప్పుడు, అంతరిక్షం అందరికీ చివరి సరిహద్దుగా మారింది.మన దేశఆర్థిక వ్యవస్థకు అంతరిక్ష టూరిజం ఊతం ఇస్తుందంటున్నారు నిపుణులు. అంతరిక్ష పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి భారత దేశం ముందుగా స్పష్టమైన చట్టాలు చేయాల్సిన అవసరం ఉంది. ఇందులో జాతీయత, వ్యోమనౌక ఫిట్‌నెస్‌ను గుర్తించడం, వైద్య ప్రమాణాలు, అంతరిక్ష సిబ్బందికి లైసెన్సింగ్, భద్రతా జాగ్రత్తలు.. ఇవన్నీ చాలా ముఖ్యమైనవి. రోదసీ యాత్రలను విజయవంతం చేయడానికి భారత దేశం ముందుగా వీటిపై దృష్టి పెట్టాలంటున్నారు నిపుణులు. అయితే అంతరిక్ష పర్యాటకం అనేది చిన్నవిషయం కాదు. కోట్లకు కోట్లు పెట్టుబడులు అవసరం.